DATE: 29-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 52

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

ఆదివారం 29 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



పెండింగ్ కేసులపై ప్రత్యేక చర్యలు అభినందించిన డిజిపి 5లో



నీలకంఠేశ్వరాలయ స్వామికి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 5లో

## ఎన్టీఆర్‌కు నేతల ఘననివాళి

### నివాళులర్పించిన ప్రముఖులు

- ఎన్టీఆర్ తెలుగు ఆత్మగౌరవ ప్రతీకన్న జస్టిస్ ఎన్వీ రమణ
- ఎన్టీఆర్‌కు తెలంగాణ మంత్రుల నివాళి
- అన్నకు భారతరత్న కోసం కృషిచేస్తామన్న నామా
- తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ : తుమ్మల
- ఎన్టీఆర్‌కు ఎర్రబెల్లి ఘననివాళి
- ఎన్టీఆర్ ఘాట్ వద్ద సందడే సందడి
- ఘనంగా నివాళి అర్పించిన నందమూరి కుటుంబం
- ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, పురందేశ్వరి, బాలయ్య, తదితరుల నివాళి



**హైదరాబాద్,మే28:** స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని తట్టిలేపి, దేశంలో గుర్తింపు తెచ్చిన మహానాయకుడని ఒక సందేశంలో పేర్కొన్నారు. సంక్షేమరాజ్యానికి ఆయన కొత్త నిర్వచనం చెప్పారని, దేశమంతా అనుసరించదగ్గ జనరంజక పాలన అందించారని గుర్తుచేశారు. గొప్ప ప్రజాస్వామికవాది, లౌకికవాది, ప్రజల మనిషి అంటూ స్మృత్యంజలి ఘటించారు. ఆయనతో తనకు వ్యక్తిగతంగా ఆత్మీయ అనుబంధం ఉండేదని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్‌కు జయంతులు, శతజయంతులు జరుగుతూనే ఉంటాయని అన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద మంత్రులు మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్‌తోపాటు ఎంపీ నామ నాగేశ్వరరావు – మిగతా 2లో

# ఎన్నాళ్లీ నిర్లక్ష్యం?

## లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డా నిర్లక్ష్యమేనా

## కరోనా సంక్షోభంపై అధ్యయనం జరగాలి

## ప్రజల జీవన స్థితిగతులపై పరిశీలన చేయాలి

**దేశంలో ఆయా రాష్ట్రాల పాలకులు ఎవరి పరిధిలో వారు కరోనా లెక్కలపై కాకిలెక్కలుచెప్పి తప్పించుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన లెక్కలతోపొంతన కుదరడం లేదు. నిజానికి ఈ సంక్షభంలో లక్షలాదిమంది ప్రాణాలు కలో÷-పోయారు. ఈ లెక్కలు చచెప్పడానికి కూడా ప్రభుత్వాలు నిజాయితీ చూపడం లేదు. కరోనా దెబ్బకారణంగగా అనేక రంగాల ప్రజలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధి కోల్పోయారు. లక్షలాదిమంది మృత్యువాత పడ్డారు. కరోనా సమయంలోనూ పాలకులు పట్టుబట్టి మీర నిర్వహించిన ఎన్నికల పుణ్యమా అని అనేకులు కరోనాకు బలయ్యారు. టీచర్లు ఎందరో మరణించారు. ఇలా మరణించిన వారి కుటుంబాలపై అధ్యయనం చేసి వారిని అదుకునే ప్రయత్నాలు చేయాల్సిది పోయి లెక్కలు తక్కువగా చూపి బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పకుంటున్నాయి. గతేడాది ప్రధాని మోడీ ప్రకటించిన 20లక్షల కోట్ల ప్యాకేజీ ఏయే రంగాలను ఆదుకున్నదీ లేనిదీ తెలియడం లేదు. తాజాగా ఇచ్చిన ఐదుకిలోల బియ్యం సాయం కూడా పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే ఈ సంక్షోభంపై అధ్యయనం చేయాలి.**



**న్యూఢిల్లీ,మే28:** గ్రామాల వారీగా లెక్కలు తీయాలి. ఎంతమంది బలయ్యారు..ఏ ఆసుపత్రిలో మరణించారు..వారికి ఎంత ఖర్చయ్యిందీ తెలుసు కోవాలి. ఇలా కోల్పోయిన వారి జీవితాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనేకులు అనాథలయ్యారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు దిక్కులేని వారయ్యారు. ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు కూడా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి విషయంలో సమగ్ర సమాచార సేకరణ నేటికీ జరగడం లేదు. అలాంటి వారికి సాయం అందించేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. కరోనా వైరస్ మహమ్మారితో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజల జీవితాలు దుర్భరమయ్యాయి. సామాన్యుల కష్టాలను విని, చూసి ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు రంగంలోకి దిగి చేతనైనంత చేయడంతో కొందరైనా పొట్టనింపు కోగలిగారు. బతికిబట్ట కలిగారు. అయితే కొందరు నిత్యం అడుక్కుంటే తప్ప పూటగడవని పరిస్థితిలో ఉన్నారు. ఇన్ని అనుభవాల దృష్ట్యా ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. ఈ దేశంలో ఉన్న అభివృద్ధికి సామాన్యులే పునాది రాళ్లు. దేశంలోని సమస్థ మౌలిక సదుపాయా లకూ వీరే వెన్నెముక అన్నది కూడా మరవరాదు. ఎందుకంటే అనేక మంది ప్రజలు లక్షల్లో డబ్బులు అప్పుచేసి మరీ ఆస్పత్రులకు ధరాపోశారు. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన అందించిన ప్యాకేజీ వల్ల మేలు జరిగిందా లేదా అన్నది కూడా తెలుసుకు నేందుకు ప్రయత్నం చేయాలి. ప్రభుత్వానికి విస్తృతమైన యంత్రాంగం ఉన్నందున నివేదికలు తెప్పించు కోవాలి. ఇంటిలిజెన్స్ – మిగతా 2లో

## క్రమంగా విస్తరిస్తోన్న మంకీ పాక్స్ వైరస్

### రోజురోజుకు పెరుగుతోన్న కేసుల సంఖ్య

- భారత్‌లోనూ మంకీ పాక్స్ ఆనవాళ్లు
- ఒమిక్రాన్ బీఏ.4, బీఏ.5 ఉపవేరియంట్ల కలకలం..
- మహారాష్ట్రలో ఏడుగురికి పాజిటివ్
- రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసిన కేంద్రం
- కీలక ఆదేశాలను జారీ చేసిన తెలంగాణ వైద్యారోగ్యశాఖ



**హైదరాబాద్,మే28:** ప్రపంచవ్యాప్తంగా మంకీ పాక్స్ వైరస్ క్రమంగా విస్తరిస్తోంది. రోజురోజుకు కేసుల సంఖ్య పెరుగుతోంది. బ్రిటన్, స్పెయిన్, పోర్చుగల్, కెన్యా, అమెరికా సహా 45 దేశాల్లో మంకీపాక్స్ ఉధృతి అధికంగా ఉంది. కేసుల సంఖ్య వెయ్యికి చేరువలో ఉంది. ప్రమాదకరమైన ఒమిక్రాన్ ఉపవేరియంట్లు వెలుగుచూడటం కలకలం రేపుతోంది. మహారాష్ట్రలో తొలిసారి బీఏ.4, బీఏ.5 కేసులు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. – మిగతా 2లో

## నల్లగొండ జిల్లాలో విషాదం

### రథం తరలిస్తుండగా తగిలిన విద్యుత్ తీగలు

### ముగ్గురు మృతి, నలుగురి పరిస్థితి విషమం

2





# ఎనిమిదేళ్లలో తలదించుకునే పనిచేయలేదు

## గాంధీ, పటేల్ కలలుగన్న భారతావని కోసం కృషి

## సుపరిపాలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం

## పేదల సంక్షేమం లక్ష్యంగా కార్యక్రమాల అమలు

## గుజరాత్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ

**గాంధీనగర్,మే28:** గత ఎనిమిదేళ్ల ఎన్డీఏ పాలనలో ప్రజలు సిగ్గుతో తలవంచుకునే పని ఏదీ చేయలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ రాజ్‌కోట్‌లో నూతనంగా నిర్మించిన 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని శనివారం ప్రారంభించిన ప్రధాని... అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ కలలుగన్న భారతాన్ని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ప్రధాని మోదీ అన్నారు. గత ఎనిమిదేళ్ల పాలనలో ప్రజలు సిగ్గుతో తలవంచుకునే పనేదీ తాను చేయలేదని పేర్కొన్నారు. గత ఎనిమిదేళ్ల భాజపా పాలనలో పేదల సంక్షేమం సుపరిపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు ప్రధాని. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాశ్ నినాదాల ద్వారా దేశాభివృద్ధికి ఊతమిచ్చినట్లు చెప్పారు. వివిధ పథకాల ద్వారా దేశంలోని – మిగతా 2లో

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

- జూన్ నెలాఖరున ఫలితాలు విడుదల
- ఉన్నత విద్యాశాఖ అధికారులు వెల్లడి

**హైదరాబాద్,మే28:** తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 23న పది పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. టెన్త్ ఎగ్జామ్స్‌కు 5,08,143 మంది రిజిస్ట్రర్ చేసుకోగా, 5,03,114 మంది – మిగతా 2లో



## ప్రజానాడి




– మిగతా 2లో



## రాయదుర్గం హోటల్‌లో మంటలు

### కార్మికులను రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్,మే28:** రాయదుర్గంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గ్రీన్‌బావర్చి హోటల్‌లో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. హోటల్ మొత్తం దట్టమైన పొగతో కమ్మేసింది. ఒక్కసారిగా హోటల్ నుంచి మంటలు ఎగిసిపడుతుండటంతో – మిగతా 2లో

## తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లుతున్నది

### గంగా -జమున తహజీబ్‌కు నిలువుటద్దం

### మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ



**హైదరాబాద్ మే 28 (ప్రజా మంటలు) :** కేసీఆర్ సుపరిపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తున్నరు, –"దళితబంధు"తో దళితుల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నయ్ మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళితుల సంక్షేమం పై ప్రముఖ జర్నలిస్టు వాసిరాజు ప్రకాశం నిర్మించిన "మానవతా పరిమళం"అనే డాక్యుమెంటరీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీలు దీు విడుదల చేశారు. తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లుతున్నది, గంగా –జమున తహజీబ్ కు ఇది నిలువుటద్దం అ మంత్రులు కొప్పుల ఈశ్వర్ మహమూద్ అలీలు అన్నారు. కేసీఆర్ – మిగతా 5లో

# ఎన్నాళ్లీ నిర్లక్ష్యం?

మొదటిపేజీ తరువాయి..

ద్వారా ప్రజలు ఏమనుకుంటున్నారో సమాచార సేకరణ చేయాలి. అవసరమైతే దెబ్బతిన్న రంగాలకు సంబంధించి వివరాలు తెప్పించుకుని ముందుకు సాగాలి. అప్పుడే కరోనా కష్టాల వల్ల ఎంతమంది ప్రజలు దెబ్బతీన్నారో తెలుస్తుంది. ప్రధానంగా నిత్యకూలీలు ఎదుర్కొటున్న సమస్యలపై తక్షణ చర్యలకు ఉపక్రమించాలి. కొన్ని రాష్ట్రాల్లో తగిన చర్యలు తీసుకుని వారిని ఆదుకున్నా..అవి తక్షణ ఉపశమనం కోసం చేసినవే తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి చేయలేదు. ఇవన్నీ కళ్లకు కనిపిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆదుకున్న ప్రయత్నాలు చేయడంలేదు. చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదు. దేశ పునర్నిర్మాణంలో అతిపెద్ద భాగస్వాములైన ప్రజలను అనాధలుగా వదిలేస్తే భవిష్యత్ నాశనం కాగలదు. నిజానికి దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ ఉపశమన చర్యలు తీసుకుని, సక్రమమైన వైద్యం అందించే ప్రయత్నం చేసివుంటే సమస్యలే ఎదురయ్యేవి కాదు. కనీసం ఇప్పుడైనా కరోనాతో చనిపోయినవారి వెతలపై అందరూ దృష్టి సారించాలి. అలాగే కరోనాతో ఎంతమంది చనిపోయారో కూడా లెక్కలు తీసేందుకు పనికి వస్తుంది. వారి సంక్షేమం కోసం ఏంచేయాలో, ఇప్పుడెదురైన చేదు అనుభవాలు భవిష్యత్తులో ఎదురు కాకూడదనుకుంటే ఎలాంటి చర్యలు చేయడం అవసరమో లోతుగా ఆలోచించాలి. ఉన్న ఊరును, కన్నవారిని విడిచి, భార్యాబిడ్డల్ని వదిలి వేల కిలోమీటర్ల దూరంలో అనేకులు దినసరి కూలీలు పనిచేస్తున్నారు. ఇలా నగరాలకొస్తున్నవారంతా ఎంతటి దుర్భరమైన స్థితిలో బతుకు లీడుస్తున్నారో పరిశీలన చేయాలి. దేశ సంపద పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న వలసజీవుల్ని ప్రభుత్వాలు పూర్తిగా ఉపేక్షిస్తున్నాయి. చెప్పుకోవడానికి పేదరిక నిర్మూలన పథకాలు దేశంలో చాలానే వున్నా.. అవేవీ దినసరి కూలీలను, కార్మికులను ఆదుకోవడలేదని నిరూపితం అయ్యింది. కరోనా దెబ్బతో వలస జీవులకు ఇన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు చేసిందేమీ లేదని వెల్లడైంది. వలస జీవులతో పనులు చేయించుకుంటున్న యజమానుల్లో అత్యధికులు వారికి సంబంధించి ఎలాంటి రికార్డులూ నిర్వహించడం లేదు. కార్మికులకు న్యాయంగా దక్కవలసిన పథకాలను ఎగ్గొట్టడం కోసం చాలా తక్కువ మందిని లెక్కల్లో చూపుతారు. పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగాలు పక్కన పెట్టాయి. ఈదశలో ఇక కార్మికులకు ఉపాధి చూపే దిశగా పథకాలు రూపొందించాలి. వారి కుటుంబాలకు బతుకు భయం లేకుండా చూడాలి. అందుకు తగిన ప్రణాళికలను రచించాలి.

# నెహ్రూ ఫోటో లేకుండా అమృతోత్సవాలా

## మండిపడ్డ మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,మే28: పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఫోటో లేకుండా అజాది కా అమృత్ ఉత్సవాలు చేయడం అక్షేపణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రథమప్రధాని నెహ్రూను విస్మరించడం దారుణమన్నారు. నెహ్రూ త్యాగాలను మరచిపోవడం దారుణమన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సాలర్జంగ్ మ్యూజియంకు వెళ్లిన యువజన కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయని భట్టి పేర్కొన్నారు. సావర్కర్ లాంటి వారి ఫోటోలు పెట్టడం దుర్మార్గమన్నారు. మిమ్మల్ని ప్రజలు క్షమించరని.. గుణపాఠం చెబుతారన్నారు. చదువుకోని వారు ప్రధానులు అయితే ఇలాగే చరిత్రను వక్రీకరిస్తారని భట్టి పేర్కొన్నారు. పరిపాలన, మతాలకు సంబంధం ఉండదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. పరిపాలన చేతకాక.. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. అందులో భాగంగానే మసీదుల తవ్వకాల కామెంట్స్ చేస్తున్నారన్నారు. మతాన్ని ఓట్ల కోసమే తెరపైకి తెస్తున్నారన్నారు. కాంగ్రెస్.. దేశాన్ని ఏకతాటిపైకి తెస్తే.. బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తోందన్నారు. ఏ మతం కూడా హింసను కోరుకోదని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

# రాయదుర్గం హోటల్‌లో మంటలు

మొదటిపేజీ తరువాయి..

స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకువస్తున్నారు. అయితే.. హోటల్‌లో సుమారుగా 20 మంది ఉండగా..10 మందిని సురక్షితంగా ఆస్పత్రికి తరలించారు. హోటల్‌లో మరో 10 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తీయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు.
హోటల్ రెండో అంతస్తులో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రెండో అంతస్తు నుంచి మంటలు మూడో అంతస్తుకు వ్యాపించాయి. యాక్షన్ గార్డింగ్ ప్రైవేట్ లిమిటెండ్ సిబ్బందికి పైన కేటాయించిన కార్యాలయంలోనూ మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది.. పోలీసు అధికారులు ఆ ఆఫీసులో ఉన్న వారిని సురక్షితంగా కిందకు తరలించారు. 4 అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలు ఆర్పారు. మంటల ధాటికి హోటల్‌లో నుంచి సిబ్బంది, కస్టమర్లు బయటకు పరుగులు తీశారు. మంటల్లో చిక్కుకున్న కొందర్ని అగ్నిమాపక సిబ్బంది కిందకు దించారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో 15 మంది సిబ్బంది ఉన్నారని.. వారంతా సురక్షితంగా ఉన్నారని హోటల్ యాజమాన్యం తెలిపింది. దట్టమైన పొగతో ఊపిరాడక ఇబ్బంది పడ్డ సిబ్బందికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. హోటల్ పరిసరాల్లో దట్టంగా పొగ అలుముకుంది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పొగ వల్ల కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

# క్రమంగా విస్తరిస్తోన్న మంకీ పాక్స్ వైరస్

మొదటిపేజీ తరువాయి..

మహారాష్ట్రలో తాజాగా నాలుగు బీఏ.4 కేసులు, మూడు బీఏ.5 కేసులు నమోదైనట్టు వైద్యులు ప్రకటించారు. ఒమిక్రాన్ ఉపవేరియంట్ల బారిన పడిన ఏడుగురికీ స్వల్ప లక్షణాలే ఉన్నట్లు తెలిపారు. కాగా వీరంతా పుణెకు చెందినవారు కావడం గమనార్హం. వారందరినీ హోం ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. 'జీనోమ్ సీక్వెన్సింగ్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నిర్వహించింది. ఈ సీక్వెన్సింగ్‌ను ఫరీదాబాద్‌లోని ఇండియన్ బయోలాజికల్ డేటా సెంటర్ ధృవీకరించింది. ఇందులో పుణెకు చెందిన ఏడుగురు ఒమిక్రాన్ ఉపవేరియంట్ల బారినపడినట్లు నిర్ధరణ అయ్యింది. వీరిలో నలుగురికి బీఏ.4 సోకగా, మరో ముగ్గురు బీఏ.5 ఉప వేరియంట్ బారినపడ్డారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళలతో పాటు తొమ్మిదేళ్ల బాలుడు కూడా ఉన్నాడు ' అని అని వైద్యాధికారి పేర్కొన్నారు. వైరస్ బారిన పడినవారిలో ఇద్దరు విదేశాలకు వెళ్లివచ్చారని, మరో ముగ్గురు ఇతర రాష్ట్రాలకు ప్రయాణించినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఇద్దరు మాత్రం ఎక్కడికీ వెళ్లలేదని తెలిపారు. బాలుడు మినహా మిగతా ఆరుగురు కూడా వ్యాక్సినేషన్ పూర్తిస్థాయిలో తీసుకున్నారని, ఓ వ్యక్తి బూస్టర్ డోసు కూడా తీసుకున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా తదితర దేశాల్లో వ్యాప్తి చెందిన ఒమిక్రాన్ ఉప వేరియంట్లు బీఏ.4, బీఏ.5లు భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (%×చీూూజూ+%) కొద్దిరోజుల క్రితమే వెల్లడించిన విషయం తెలిసిందే. తమిళనాడు, తెలంగాణలో ఈ కేసులు ఇప్పటికే బయటపడ్డాయి. ఈక్రమంలో ప్రపంచ దేశాలు అలర్ట్ అయ్యాయి. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. వైద్యులు సైతం పలు సూచనలు చేస్తున్నారు. భారత్‌లోనూ మంకీ పాక్స్ కలవర పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం అలర్ట్ చేసింది. ఈనేపథ్యంలో తెలంగాణ వైద్యారోగ్యశాఖ కీలక ఆదేశాలను జారీ చేసింది. మంకీ పాక్స్ లక్షణాలు ఉన్న బాధితులను ఐసోలేషన్‌లో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల మంకీపాక్స్ బాధిత దేశాల నుంచి వచ్చిన వారిని గుర్తించే పనిలో పడ్డారు. ఒంటిపై దద్దుర్లు, చిన్న బొబ్బలు ఉన్న వారిని గుర్తించాలని అధికారులను వైద్యారోగ్యశాఖ ఆదేశించింది. ఎవరైనా మంకీపాక్స్ అనుమానితులు ఉంటే వెంటనే జిల్లా వైద్యాధికారులను కలవాలని సూచించింది. అనుమానితుల రక్త నమూనాలను పుణెలోని ఎన్ఐవీకి పంపిస్తున్నారు. మంకీ పాక్స్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఇటు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్నికేసులు పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఈ వైరస్‌కు మశూచికి వాడే టీకాలు పనిచేస్తాయా అన్న దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి.
సోకిన వారికి కరోనా లక్షణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా జ్వరం, ఒళ్లు నొప్పులు, చలి, అలసట వంటి లక్షణాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి ముఖం, చేతులపై దద్దుర్లు, చిన్న బొబ్బలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. మంకీపాక్స్ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రపంచదేశాలు అలర్ట్ అయ్యాయి.

# నల్లగొండ జిల్లాలో విషాదం

### రథం తరలిస్తుండగా తగిలిన విద్యుత్ తీగలు

### ముగ్గురు మృతి, నలుగురి పరిస్థితి విషమం

నల్గొండ,మే28: నల్లగొండ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. నాంపల్లి మండలం కేతేపల్లి రామాలయం వద్ద ఇనుప రథాన్ని తీసే క్రమంలో అపశృతి జరిగింది. రథానికి విద్యుత్ తీగలు తగలడంతో.. విద్యుత్ పాపై ముగ్గురు స్పాట్‌లోనే మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా మారింది. ఘటనపై అధికారులు అప్రమత్తమయ్యారు. తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. చనిపోయినవారిని కేతేపల్లి గ్రామానికి చెందిన రాజాబోయిన యాదయ్య (42), పొగాకు మొనయ్య (43), మక్కపల్లికి చెందిన కారు డ్రైవర్ దాసరి అంజి (20) గా గుర్తించారు. దుర్ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో ఇటీవల రాములోరి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల అనంతరం స్వామి వారి ఊరేగింపు చేసే రథం ఆలయ సమీపంలో ఉండగా.. ఆ రథాన్ని ఆలయంలోకి తరలిస్తున్నారు. ఈ క్రమంలో పైన విద్యుత్ వైర్లు తగిలి.. ఈ దుర్ఘటన జరిగింది.

# ఎన్టీఆర్‌కు నేతల ఘననివాళి

మొదటిపేజీ తరువాయి..

శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ ఖ్యాతి గడించిన ఏకైక తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని మంత్రులు కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేస్తామని ఎంపీ నామ తెలిపారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఘాట్ వద్దకు చేరుకున్న మంత్రులు మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామనాగేశ్వరావు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నరసింహులు, మోత్కుపల్లి నర్సింహులు, మాజీ మంత్రి పరిటాల సునీత, ఇతర తెదేపా నాయకులు, అభిమానులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించి ఎన్టీఆర్‌ను స్మరించు కున్నారు. ఒక తెలుగు బిడ్డగా ప్రపంచ ఖ్యాతి గడించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన ఆదేశాల మేరకే ఇప్పటికీ ఆయన అభిమానులు పని చేస్తున్నారు. ఆయన ప్రధాన మంత్రి అవ్వాల్సింది.. జస్ట్‌లో మిస్ అయింది.' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. 'ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేస్తాం. రాజకీయాల్లో, సినిమాల్లో ఆయనకు తారాస్థాయిలో అభిమానులున్నారు. పేదల కష్టం తెలుసుకున్న నాయకుడు ఎన్టీఆర్' అని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలోనే కేసీఆర్ నడుస్తున్నారని మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మధ్య దళారులు లేకుండా ప్రజలకు అన్ని రకాల సంక్షేమం చేరుకోవాలని ఆకాంక్షించారు. తన వద్ద అర్ధరూపాయి కూడా లేకున్నా.. తనని మంత్రి చేసి.. తనకు పెళ్లి చేసిన గొప్ప మనసున్న వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఇవాళ తాను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి ఆయనే కారణమని తెలిపారు. ఆయన తన అభిమానుల గుండెల్లో ఎల్లప్పుడు బతికే ఉంటారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్న పరిటాల సునీత.. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన మహనీయుడు అని కీర్తించారు.ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నరసింహులు.. ఆయన పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి.. బడుగు బలహీన వర్గాలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించారని కొనియాడారు. కేసీఆర్, జగన్‌లు ప్రతిపక్ష పార్టీలను ఎదగనీయడం లేదని విమర్శించారు. ప్రపంచంలోని తెలుగు వారందరి కోసం తెదేపా పని చేస్తుందని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలుగు దేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగు వారి సత్తా చాటిన రాజకీయ యోధుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కెనడాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న తెలుగు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచిపోతుందని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించారు. హనుమకొండలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత నటుడిగా, పరిపాలకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన మహానుభావుడని, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు ఇండ్లు ఇచ్చారన్నారు. యువతకు ఆదర్శంగా నిలిచారని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం ఆయన జనగామ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన పల్లెప్రగతి సన్నాహక సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశానిని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు ఘనంగగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు ఘాట్ వద్దకు చేరుకుని వారి తాతను స్మరించుకున్నారు. మరోవైపు నందమూరి, దగ్గుబాటి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత సీఎం నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజామునే ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సమాధి వద్దకు వచ్చిన ఇద్దరు సోదరులు పుష్పగుచ్ఛాలు ఉంచి తాతను స్మరించుకున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న నందమూరి రామకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు, దగ్గుబాటి పురందేశ్వరి దంపతులు, సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ స్వర్గీయ నందమూరి తారకరామారావుకు నివాళులర్పించారు. ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పోర్ట్ ల్యాండ్ ఎన్ఆర్ఐ టీడీపీ అందజేస్తోన్నకుట్టుమిషన్లు, వీల్‌ఛైర్లు, దుప్పట్లను ఎన్టీఆర్ ఘాట్ వద్ద లబ్దిదారులకు పురందేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ మే 28 2023 వరకు శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం. ఏపీ, తెలంగాణలో శత జయంతి ఉత్సవాలు జరుపుతాం. ఉత్సవాల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశాం. కమిటీలో బాలకృష్ణ, రాఘవేంద్రరావు వంటి ప్రముఖులు ఉన్నారని పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించిన దగ్గుబాటి పురందేశ్వరి తన తండ్రిని స్మరించుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ అంటే ఓ ప్రభంజనం అని.. ఆయనో సంచలనం అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఏడాది పాటు శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. రూ.వంద నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రణ గురించి తాము ఆర్బీఐతో మాట్లాడుతున్నామని వెల్లడించారు. ఎన్టీఆర్ అనే పేరు ప్రతి తెలుగింటి గడప బతికున్నంత కాలం గుర్తుంటుందని అన్నారు. రూ.వంద నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రణ గురించి తాము ఆర్బీఐతో మాట్లాడుతున్నామని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నందమూరి తారక రామారావు ఒక సంచలనం. నేటి నుంచి వచ్చే ఏడాది మే 28 వరకూ ఈ శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం. ఉత్సవాల నిర్వహణలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 12 కేంద్రాలను గుర్తించాం. ఆయా కేంద్రాల్లో ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల నిర్వహణ పర్యవేక్షించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశాం. బాలకృష్ణ, రాఘవేంద్రరావు వంటి ప్రముఖులు ఆ కమిటీలో ఉన్నారు. అన్ని రంగాల్లో నిష్ణాతులైన వారిని ఘనంగా సత్కరించనున్నాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ నాకు దేవుడు. ఆయన పెట్టిన బిక్ష వల్లే ప్రఖ్యాత నటుడిగా మీ ముందు ఉన్నాను. ఆయన ద్వారానే మద్రాస్ ఫిలిం స్కూల్‌లో జాయిన్ అయ్యాను. మీ తోటి ఉన్న వారిలో పది మందికి సాయం చేయండి అదే ఆయనకు ఘన నివాళి. కొన్నేళ్లు ఆయన పక్కన ఉన్న వ్యక్తిని. సమాజమే దేవాలయం అన్న మనిషి తాను. మన కళ్ల ముందు మనం చూసిన దేవుడు ఆయన. ఈరోజు పెద్దాయన బతికి ఉంటే బంగారు పూలతో పాదపూజ చేసేవాడిని. అలాంటి ఓ యుగపురుషుడిని మళ్లీ ఎప్పుడు చూస్తామో. ఎన్టీఆర్ ఎక్కడున్నా ఆయన ఆశీస్సులు మనందరిపైన ఉంటాయని నటుడు రాజేంద్రప్రసాద్ నివాళి అర్పించారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. 167 మంది ప్రయివేటు విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 87 మంది అటెండ్ అయ్యారు. ఇక మిగిలిన రెండు పరీక్షలను మే 30, 31వ తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ 1(సంస్కృతం, అరబిక్) ఎగ్జామ్‌ను 30న, పేపర్ 2ను 31న నిర్వహించనున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. ఎస్ఎస్‌సీ వోకేషనల్ కోర్సు(థియరీ) పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి టెన్త్ పేపర్ వాల్యుయేషన్ జరగనుంది. పదో తరగతి పరీక్షల ఫలితాలను జూన్ నెలాఖరులో విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఎస్సెస్సీ ప్రధాన పరీక్షలు శనివారంతో



ముగిసినప్పటికీ, కొన్ని మైనర్ పేపర్ల పరీక్షలు జూన్ 1 వరకు కొనసాగనున్నాయి. రెండో తేదీ నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించనున్నారు. మొత్తం 5,08,143 రెగ్యులర్ విద్యార్థులకు 5,03,114 మంది ఎస్సెస్సీ పరీక్షలు రాసినట్టు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు వెల్లడించారు. 5,029 విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. 167 మంది ప్రైవేట్ విద్యార్థులకు 87 మంది పరీక్షలు రాసినట్టు వివరించారు. దాదాపు 38 లక్షల పేపర్లను మూల్యాంకనం చేసేందుకు సమయం పడుతుందని, సాధ్యమైనంత తొందరగా ఫలితాలు వెల్లడించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కరోనా కారణంగా దాదాపు రెండేండ్ల విరామం తరువాత ఎస్సెస్సీ పరీక్షలు నిర్వహించారు.

# ఆర్టీసీని గట్టెక్కించడం సులువేనా

## కార్మికులను కాపాడుకునే బాధ్యతా ముఖ్యమే

హైదరాబాద్,మే28: నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక



రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం.
దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. సిఎం కెసిఆర్ ఆర్టీసీ రక్షణతో పాటు, కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహి స్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి.
ఇంతకాలం తెలంగాణను ధనిక రాష్ట్రంగా చెప్పుకోవటానికి ఇష్టపడిన కేసీఆర్ కూడా, అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. రాష్ట్రం వచ్చాక అడిగిన వారికి, అడగని వారికీ ఉదారంగా వరాలు ఇచ్చిన సీఎం కేసీఆర్, ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నా నష్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం.

# ఎనిమిదేళ్లలో తలదించుకునే పనిచేయలేదు

మొదటిపేజీ తరువాయి..

పేదల అభ్యున్నతికీ పనిచేస్తున్నామన్నారు. తద్వారా వారి జీవితాలను మెరుగు పరిచేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కరోనా సమయంలో పేద ప్రజల కోసం ఆహార ధాన్యాల నిల్వలను తెరిచినట్లు మోదీ చెప్పారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా టీకాలు అందజేసినట్లు గుర్తుచేశారు. అంతకుముందు నూతన ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని.. అక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. రాజ్‌కోట్‌లోని అట్కోట్‌లో శ్రీ



కేడీ పర్వాడియా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. నేడు గుజరాత్ గడ్డపైకి వచ్చానని, గుజరాతీలందరికీ తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. మాతృభూమికి సేవ చేయడంలో ఏ అవకాశాన్నీ తాను వదిలిపెట్టలేదని చెప్పారు. సమాజం కోసం ఏ విధంగా జీవించాలో గుజరాతీలు తనకు నేర్పారన్నారు. గుజరాతీలు నేర్పిన విద్య, విలువల వల్ల తాను జన్మభూమికి సేవ చేసే ఏ అవకాశాన్నీ వదిలిపెట్ట లేదన్నారు. కేంద్రంలో ఏర్పడిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశ సేవలో ఎనిమిదేళ్ళు పూర్తి చేసుకుంటోందన్నారు. ఈ ఎనిమిదేళ్ళలో తాము పేదలకు సేవ చేయడం, వారి సంక్షేమం కోసం కృషి చేయడం, సుపరిపాలనను అందించడానికే ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి నమ్మకం, అందరి కృషి' అనే మంత్రాన్ని తాము అనుసరిస్తున్నామని చెప్పారు. దేశాభివృద్ధికి నూతన ప్రేరణను ఇచ్చామన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కలలుగన్న భారత దేశాన్ని నిర్మించేందుకు ఈ ఎనిమిదేళ్ళలో నిజాయితీగా కృషి చేశామని చెప్పారు. పేదలు, దళితులు, బాధితులు, గిరిజనులు, మహిళలు సాధికారులను చేసే భారత దేశం కావాలని మహాత్మా గాంధీ కలలు కన్నారన్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్యం జీవన విధానంగా ఉన్న సమాజం కోసం కలలు గన్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దేశీయ పరిష్కారాలు ఉండాలన్నారని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి గురించి ప్రస్తావిస్తూ, పేదల కోసం ప్రభుత్వం ఉన్నట్లయితే, అది వారికి ఎలా సేవ చేస్తుందని ప్రశ్నిస్తూ, వారిని సాధికారులను చేయడానికి పని చేస్తుందన్నారు. నేడు యావత్తు దేశం దీనినే చూస్తోందన్నారు. వందేళ్ళలో అతి పెద్ద సంక్షోభం కోవిడ్ వచ్చిన సమయంలో కూడా యావత్తు దేశం దీనిని చూసిందన్నారు. ఈ మహమ్మారి ప్రారంభమైనపుడు పేదలకు ఆహారం, తాగునీరు సమస్యలుగా మారాయన్నారు. దీంతో తాము దేశంలోని ఆహార ధాన్యాల గోదాములను తెరిచామన్నారు.



# ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మెట్ పల్లి మే 28 (ప్రజామంటలు):** మెట్ పల్లి విద్యాసాగర్ రావు ఇందిరా నగర్ లో గల ప్రభుత్వ పాఠశాల లో రూ. 24 లక్షలతో నూతన స్కూల్ అభివృద్ధి పనులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అత్యధిక పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని అలాగే ఆరోగ్య పరంగా ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ అందుబాటులో ఉండేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రజలకు విద్య వైద్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టినట్టు అలాగే కోరుట్ల నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక నిధులు కేటాయించిన సీఎం కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ చంద్రశేఖర్రావు, కౌన్సిలర్ ధ్యావనపల్లి వరలక్ష్మి రాజారామ్, బర్ల రమేష్, మార్గం గంగాధర్, భీమా నది సత్యనారాయణ, చర్లపల్లి ఆనంద్ గౌడ్, పురుషోత్తం, ఇంజనీర్ శశి, స్కూలు చైర్మన్ స్కూల్ హెచ్ఎం పలువురు పాల్గొన్నారు.



కరీంనగర్ మండలం గోపాల్ పూర్ లో కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు సాయిల్ల రాజు, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, అంజన్ కుమార్, శ్రవణ్ నాయక్, ఇతరులు



కరీంనగర్ పట్టణంలోని తీగల వంతెన వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన యాదగిరి సునీల్ రావు మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ మరియు మున్సిపల్ అధికారులు.



సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3 లక్షల చెక్కును జగిత్యాల రూరల్ మండల పోరండ్ల గ్రామానికి చెందిన తోట లక్ష్మికి శస్త్ర చికిత్స నిమిత్తం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే రవి, పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి గంగారెడ్డి, నాయకులు పడిగెల గంగారెడ్డి, ఆరే తిరుపతి, నక్క హరీష్, చిత్తారి శ్రీనివాస్, నాయకులు, తదితరులు



సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష ఎల్ఓసి ని జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామానికి చెందిన గోకర్నేని బాపురావు తొంటి కీలు మార్పిడి కై అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న హస్నాబాద్ ఎంపీటీసీ దమ్మా మల్లారెడ్డి, నాయకులు భాస్కర్ రావు, బాలే శంకర్, సాగర్ రావు, శివ కేసరి బాబు, బండారి నరేందర్, రాజన్న, కూతురు శేఖర్, మనోహర్ రావు, రామ్మోహన్ రావు, ఆరే తిరుపతి తదితరులు



ధర్మపురిలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంత్యుత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఉపారపు రాజనర్సయ్య, డా. వుప్పుల రామకిష్టయ్య. పేదలకు అరటిపండ్లు పంచారు.

# 'రెడ్ల సింహగర్జన' భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

### హలో రెడ్డి ... చలో హైదరాబాద్

### రెడ్డి కార్పొరేషన్ వెంటనే అమలు చేయాలి

**చిగురుమామిడి మే 28 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో ఇందుర్తి గ్రామంలో శనివారం రెడ్డి సింహా గర్జన భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఆదివారం 29, నేడు హైదరాబాద్ లో రెడ్డి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అప్పమ్మ గారి రాంరెడ్డి నాయకత్వంలో జరిగే రెడ్ల సింహ గర్జన బహిరంగ సభకు మద్దతుగా ఇందుర్తి రెడ్డి



సంఘం అధ్యక్షులు కోమ్మెర మహేందర్ రెడ్డి ఆధ్వర్యం లో "రెడ్డి సింహ గర్జన" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డి సంఘం మండల నాయకులు గాదె రఘునాథ్ రెడ్డి కల్వల రాజేశ్వర్ రెడ్డి కంది రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని ఈనెల 29 తేది నాడు అనగా రేపు ఆదివారం హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో రెడ్డి కుల బాంధవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండలం నుండి అన్ని గ్రామాల రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 5 వేల మందిని బహిరంగసభకు మండలం నుండి తరలిస్తున్నట్లు తెలిపారు అనంతరం రెడ్డి సంఘం జిల్లా నాయకులు గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.... రెడ్ల సింహ గర్జన ఎందుకు నిర్వహిస్తున్నాము అంటే ముఖ్యంగా ఇవి ప్రధాన డిమాండ్లు

**రెడ్ల సింహగర్జన బహిరంగ సభ డిమాండ్లు..**

1. డిమాండ్లు 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు. 2. వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలి. 3. 20 లక్షల విదేశీ విద్యానిధిపథకాన్ని అర్హులైనవ్ పేద రెడ్లకు అమలచేయాలి. 4. జాతీయ స్థాయిలో ఈడవబల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి. 5. 50 ఏండ్లు నిండిన రైతులకు 5000 వేల పెన్షన్ ఇవ్వాలి. 6. అన్ని వర్గాల మాదిరిగా పేద రెడ్డి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ఇవ్వాలి. 7.ఈడయబల్యూఎస్ విద్యార్థులకు గురుకులాలు, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని...తదితర మరిన్ని డిమాండ్లు. ఇలా ఎన్నో డిమాండ్ల సాధన కొరకు ప్రతి ఒక్క రెడ్డి కుల బాంధవులు తరలి రావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు సింగిల్విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు కమ్మెర భూపతి రెడ్డి, బజార్ రాజిరెడ్డి, గును కుల శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, ఉప్పల రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజు రెడ్డి, శ్రీనువాసు రెడ్డి, అరకాల సంపత్ రెడ్డి, కరివేద రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేదీ, సమయం: మే 29, ఆదివారం, సాయంత్రం 4 గంటలకు
సభావేదిక: ఔటర్ రింగ్ రోడ్, ఘట్ కేసర్ ఎక్సిట్ 9, వరంగల్ హైవే, వందనా హెూటల్ పక్కన, హైదరాబాద్

# ఇంటికి దీపం ఇల్లాలు : అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**కరీంనగర్ రూరల్ మే 28( ప్రజామంటలు):** మహిళలు శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఎదిగితేనే సామాజికంగా నిలదొక్కుకోగలమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగర్వాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఆసిఫ్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ తమిళ కాలనీలో గ్రామ సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రుతుస్రావ పరిశు వేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఆడపిల్లలు నెలసరి సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ శుభ్రత ఆహారం ఆరోగ్య విషయాలలో నిబద్ధత పాటిస్తూ తోటి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అర్జున్ ప్రసాద్ యూనిసెఫ్ సహకార ప్రాజెక్టు హైదరాబాద్, గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీపీ పిల్లి శ్రీలత



భ్రత అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న సమాజంలో కొన్ని సనాతన సాంప్రదాయాలకు విలువ ఇస్తూ మహిళా చదువు ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. తమిళ కాలనీలోని అమ్మాయిలు అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడటం చూసి ఒక మంచి సాంప్రదాయంగా చదువుకు విలువనిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతకు పెద్దపీట మహేష్, ఎంపీటీసీ కమల మనోహర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛ భారత్ మిషన్ రమేష్, వేణు, సిడిపిఓలు సబితా, ఉమారాణి, వైద్యాధికారి ఫహనాజ్, యూనిసెఫ్ ఎస్బిసిసి సమన్వయకర్త శివకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, యూనిసెఫ్ ప్రాజెక్టు ఫెసిలిటేటర్లు కళ్యాణి రవీందర్, వెంకటేష్, గ్రామ వార్డు సభ్యులు మహిళా సంఘాల సభ్యులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

### జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ

**జనగామ మే 28 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి టి.ఆర్.స్ పార్టీ తో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, తమ సొంత అజెండాతో కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులకు గాని, మండల అధ్యక్షులకు గాని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన సొంత ప్రయోజనాల కోసం కార్యక్రమలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్న కారణంగా వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని జనగామ నియోజకవర్గం నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల్ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేమళ్ల రాజనర్సింహ రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుమల్ల శ్రీనివాస్, జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, చేర్యాల మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, తరిగొప్పుల మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నర్మెట మండల అధ్యక్షులు జంగిటి అంజయ్య, మద్దూర్ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి, చేర్యాల మండల మాజీ అధ్యక్షుడు పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు చిరంజీవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సయ్య పంతులు, చేర్యాల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ల ముస్త్యాల తార యాదగిరి, నీల సంజీవులు, చెవిటి లింగం, కొమురవెల్లి ఎంపిటిసి లింగంపల్లి కనుకరాజు, కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, దానంపెల్లి సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ చివరి నాటికి 24 పాఠశాలల పనులు పూర్తి కావాలి

**జనగామ మే 28 (ప్రజామంటలు):** మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టే 24 పాఠశాలల అభివృద్ధి పనులు జూన్ నెల చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారు లతోనూ ఎంపీడీవో లతోనూ మన



ఊరు మన బడి పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మన ఊరు మన బడి ప్రణాళిక కార్యక్రమం కింద చేపడుతున్న 12 అంశాలలో ప్రాధాన్యత గల పనులను చేపడుతూ వాటి ప్రగతిని తెలియజేసే ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని గోడలకు రంగులు వేయించాలని ఫ్లోరింగ్ పనులు శుభ్రంగా ఉండాలని విద్యుదీకరణ లోపాలను సవరింప చేయాలని తలుపులు పటిష్టంగా ఉండాలని పచ్చదనం దీంతో పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. మండల స్థాయి జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి అవగాహనతో ముందుకు పోవాలి అన్నారు పల్లె ప్రగతి పట్టణ ప్రగతి లలో అభివృద్ధి తీరు పరిశీలించి అవార్డులు అందజేస్తామన్నారు. వైకుంఠ దామాల నిర్వహణ డంపింగ్ యార్డ్ నిర్వహణ వర్మీ కంపోస్ట్ తయారీ ట్రాక్టర్లతో రెవెన్యూ పాఠశాలల్లో రిజిస్టర్లు నిర్వహణ క్రీడా ప్రాంగణాల గుర్తింపు మొక్కల ఎదుగుదల పారిశుద్ధ్య మెరుగు వంటి పలు అంశాలను ప్రాతిపదిక తీసుకొని అవార్డు కు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో లబ్ధిదారులకు వర్తింపజేసిన ప్రభుత్వ పథకాల వివరాలను గ్రామ పంచాయతీలు బోర్డు ఏర్పాటు చేసి సదరు వివరాలను ప్రదర్శింప చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసిన దేవేందర్ రెడ్డి

**తిమ్మాపూర్ మే 28 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో యువతకు క్రీడా మైదాన శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ శ్రీ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సర్పంచ్ జక్కని శ్రీవాణి-రవీందర్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎకరం ఇరవై (1.20) గుంటలలో మైదానం ఏర్పాటు చేస్తున్నామని, తొందరలోనే క్రీడలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. క్రీడా మైదాన నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే రసమయికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రం సాగర్, గూడ తిరుపతి, ఎడ్ల వెంకట్ రెడ్డి, మాశెట్టి మౌనిక - శివకృష్ణ, రాచపల్లి సరిత-ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, తేజశ్రీ, గ్రామ శాఖ అధ్యక్షులు అడిచెర్ల సత్యనారాయణ, క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జి నాయిని వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, ఈజియస్ సిబ్బంది, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# అపన్న హస్తం కోసం నిరుపేద యువకుడు ఎదురుచూపు

**మానకొండూర్ మే 28 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో బ్యాటరీ రిపేర్ చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా బ్యాటరీ పేలడంతో రెండు చేతుల వేళ్లు, తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాపాయ స్థితి ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్న యువకున్ని పెద్ద మనసుతో అదుకోవాలని తన భార్య వేడుకుంటుంది. మండల



కేంద్రానికి చెందిన మల్లామారి ఆనంద్ (27) తీవ్ర గాయాలతో కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో నయా పైస కూడా లేకపోవండతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి లో మెరుగైన వైద్యం అందించాలంటే డబ్బులు కావాలని, మానవత్వం చాటుకొని దాతలు స్పందించాలని కోరుతున్నారు. మల్లమారి రజిత ఆనంద్ భార్య - గూగుల్ పే నెంబర్ 9849757745. ప్రస్తుతం ఆనంద్ ను మెరుగైన చికిత్సం కోసం హైద్రాబాద్ తరలించారు.

# వాకింగ్ ట్రాక్ పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ పార్క్ లో వాకర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ తో నూతనంగా ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ జిమ్ పరిశీలించడం అలాగే వాకర్స్ పలు సమస్యలు చైర్పర్సన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సానిటరీ



ఇన్స్పెక్టర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ని పిలిపించి వెంటనే పార్క్ మొత్తం క్లీన్ చేయమని హరితహారంలో భాగంగా చెట్లు పెట్టాలని కోరారు, తక్షణమే బోరింగ్ వేయించాలని రెండు రోజుల్లో పార్క్ లో పని మొత్తం పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వెంట నాయకులు దాసరి ప్రవీణ్, ఎస్ఐ బాల. ఎల్లం, ఈఈ శ్రీకాంత్ అశోక్ మొదలగువారు ఉన్నారు.

# పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే రైతులు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోండి

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** పీఎం కిసాన్ డబ్బులు మీ ఖాతాలో పడాలంటే రైతులు పీఎం కిసాన్ కేవైసీ తప్పనిసరిగా ఈ నెల చివరి 31 తేదీ లోగా చేయించుకోవాలని జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి కోరారు.



కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది కావున గ్రామాలలోని చిన్న, సన్న కారు రైతులు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, రైతులందరూ తమ ఆధార్ కార్డు, ఫోను తీసుకొని కామన్ సర్వీస్ సెంటర్ లో ఈ కేవైసీ అప్డేట్ చేయించుకోగలరని అన్నారు. ఈ కేవైసీ చేయించుకో నట్లయితే పీఎం కిసాన్ డబ్బులు ఎప్పటికీ పడవు కావున రైతులు రెండు రోజుల్లో చేయించుకోవాలని అన్నారు.



తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన మహా నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ ఏమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జల్లి సిద్దయ్య.

# దేశంలో కానరాని గ్రోత్ ఇంజన్ !

సంకీర్ణ ప్రభుత్వాల వల్ల అభివృద్ధి కుంటుపడుతున్నదనే అభిప్రాయం ఎలా ఉన్నా ఏకపార్టీ పాలనలో కూడా అభివృద్ధి నామమాత్రమే అని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం నిరూపించింది. ఇటీవల హైదరాబాద్ పర్యటనలో మోడీ చేసిన ప్రసంగాలు చూసిన తరవాత మరింతగా ఈ అభిప్రాయం బలపడింది. మాటలు తప్ప చేతల్లో అభివృద్ధి కానరావడం లేదు. కరోనా విపత్కర సమయంలో భారత్ తన సత్తా చాటిందని ప్రధాని మోడీ అన్నారు. నిజానికి కరోనా సమయంలో మోడీ ఏం చేశారో గానీ..సామాన్య ప్రజల బతుకుల మాత్రం నేటికీ కోలుకోవడం లేదు. డబుల్ ఇంజన్ గ్రోత్ అంటూ ప్రచారార్భాటాలు తప్ప ఫలితాలు కాన రావడం లేదు. మోడీ గుజరాత్ మోడల్ ప్రచారంతో ఆశగా ఉన్న ప్రజలు రెండు దశాబ్దాల తర్వాత ఒకే పార్టీకి అంటే బిజెపికి స్పష్టమైన మెజారిటీ కట్టబెట్టారు. మోడీ అధికారంలోకి వస్తే సమస్యలు సమసి పోతాయని భావించారు. అలా అధికారంలోకి వచ్చిన వారు ఈ దేశంలో మౌలిక మార్పు తీసుకువస్తారని అందరూ ఆశించారు. కానీ పేద, మధ్య తరగతి ప్రజానీకం ఇబ్బందులు పడేలా ప్రస్తుత పాలనా విధానాలు ఉన్నాయి. నోట్ల రద్దుతో నల్లధనాన్ని అరికడతామని చెప్పిన వారు అసలు ఆర్థిక పతనాన్ని చూపించారు. దాని ఫలితంగా దేశంలో వేలాది చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. ఉన్న పరిశ్రమలను ప్రభుత్వమే పనిగట్టుకుని మూసేస్తోంది. విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టింది. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు అన్నది ఉత్తిదే అని తేలిపోయింది. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని తుక్కుకింద అమ్మేస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా లక్షలాది మంది నిరుద్యోగులు తయారు అయ్యారు. విచిత్రమేమంటే నోట్ల రద్దు తర్వాతే గతంలో కంటే ఎక్కువగా నల్లధనం చెలామణీ లోకి వచ్చిందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పనిహక్కు, ఉపాధి హక్కులన్నీ ఉత్తదే అని రుజువయ్యింది. రాజ్యాంగం విఫలమైతే రాజ్యాంగాన్ని నిందించవద్దని, దాన్ని అమలు చేసే వారిని నిందించాలని అంబేడ్కర్ ఆనాడే అన్నారు. రాజ్యాంగం ఆధారంగా ఏర్పాటైన అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలే అని ఆయన స్పష్టీకరించారు. కానీ ఆయన ఆశలు వమ్మయ్యాయి. అంబేద్కర్ దూరదృష్టితో చేసిన ప్రయత్నాలను తుంగలో తొక్కుతున్నారు. ఆయన విగ్రహాలు పెట్టి దండలు వేయడం తప్ప ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకుని వెళ్లడంలో పాలకులు విఫలమయ్యారు. అంబేడ్కర్‌ను బాగా పొగుడుతున్న బిజెపికూడా అందరికన్నా ఎక్కువగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడడం సిగ్గుచేటు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాల గురించి పేర్కొనే సమాఖ్య స్ఫూర్తి ఆచరణలో విఫలమైంది. ప్రణాళిక సంఘం స్థానంలో తెచ్చిన నీతిఆయోగ్ స్థాపన సమయంలో వల్లించిన ఆదర్శాలు కానరావడం లేదు. ప్రజా ప్రయోజన పథకాలకు తగిన నిధులు కేటాయించాలని చేస్తున్న సిఫార్సులను కేంద్రం పట్టించుకోవడం లేదు. వ్యవస్థలను భ్రష్టుపట్టించి వ్యక్తుల కేంద్రంగానే రాజకీయాలు, ప్రభుత్వ విధానాలు కొనసాగుతుండటం ఆందోళనకరం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశం వందేళ్లు వెనక్కి వెళుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. రాజ్యాంగ లక్ష్యం ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిఫలించడం లేదు. అందరికీ రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు సామాజిక న్యాయం అందించడమే ప్రజాస్వామ్యం. భారత రాజ్యాంగం గొప్పదనం ఏమిటి అంటే అధికారంలో ఉన్నవాళ్లు రాజ్యాంగాన్ని అతిక్రమించడానికి



వీలు లేకుండా ప్రాథమిక సూత్రాలను పొందుపరిచారు. ప్రజ లను విడిచి పాలనా వ్యవహారాలు సాగిస్తున్నారు. దీంతో దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రజాస్వామ్య పరిపాలన, స్వీయ అభివృద్ధి అనే లక్ష్యాలను నిర్దేశించుకొని పాలనా వ్యవస్థను భారతీయకరణ చేయాలని అంబేద్కర్ భావించారు. దేశ ప్రజలందరికీ సమానమైన విలువ, గౌరవం హక్కు లు ఉన్నప్పుడే అది ప్రజాస్వామ్యం అవుతుందని ఆయన ఆశించారు. దీనికి అనుగుణంగానే ఆ మహాను భావుడు రాజ్యాంగాన్ని రూపొందించారు. నాటి నుంచి రాజ్యాంగంలో అనేక సవరణలు జరిగాయి. ప్రజల సంక్షేమమే ప్రాధాన్యంగా కొన్ని సవరణలు జరిగాయి. అందరికీ ఉచిత నిర్బంధ విద్య, ఉపాధి హామీ, ఆహార భద్రత, అణగారిన వర్గాలకు హక్కులు, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం వంటివి ఇందులో కీలకమైనవి. రాష్ట్రాలు బలోపేతం అయితేనే దేశం బలోపేతమవుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితులు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా కనిపిస్తున్నాయి. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు రాజ్యాంగానికి కొత్త భాష్యాలు చెబుతున్నారు. మెజారిటీ వాదాన్ని వినిపిస్తున్నారు. దీన్ని ప్రశ్నించిన వారిపై దేశద్రోహులు అనే ముద్ర వేసి కేసులు పెడుతున్నారు. ప్రజా సంక్షేమం సంక్షోభంలోకి నెట్టబడింది. ఆదేశ సూత్రాల ప్రధాన లక్ష్యం రాజకీయ, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం. కానీ నయా పాలకుల విధానాలతో ఇవ్వాళ దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. దాని ఫలితం ఏమిటి అన్నది ప్రజలందరికీ అనుభవంలోకి వచ్చింది. కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. కానీ ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరిస్తున్నారు. కుటీర పరిశ్రమల స్థాపన అన్నది నినాదంగానే మిగిలి పోయింది. ఉన్న పరిశ్రమలన్నీ మూతపడుతున్నాయి. అంతిమంగా ప్రజలకు ఉద్యోగ భద్రత కరువైంది. పాలకులు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు సరైనవి కావని ఆర్థికవేత్తలు పదేపదే బహిరంగంగానే హెచ్చరి స్తున్నా పట్టింపు లేకుండా పోయింది. జిఎస్టీతో ఏకీకృత పన్ను విధానం అంటూ ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారు. దీనిపై ఇప్పటికీ సమీక్షలు లేవు. ఆర్థికశాస్త్రంలో నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ కూడా ప్రస్తుత పాలకుల విధానాలను తప్పుపట్టారు. వీటిని సమీక్షించాల్సిన పాలకులు ఆ పని మాని, విమర్శించిన వారిపై తమ అనుయాయుల చేత వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారు. ఉన్నతమైన ప్రజాస్వామిక పరిపాలన దేశానికి అందించాలనే లక్ష్యానికి ఇటీవలి కాలంలో తూట్లు పొడిచే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. వ్యవస్థలను దెబ్బతీస్తూ కొందరి ఆకాంక్షల కోసం ప్రజల ఆశలను వమ్ము చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు అతీంగా లేవు. అంతా కలసి తమవంతుగా ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. ఈ తరహా రాజకీయాలకు సమాధి కట్టాల్సి ఉంది. అప్పుడే ప్రజలు హాయిగా బతకగలరు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# స్నేహా పేటిక

అడవి మధ్యలో చిన్న పల్లె. పల్లెలో ఎన్నో కోళ్లు ఉన్నాయి. అందులో ఒక కోడిపుంజు చాలా అందంగా మధురమైన కంఠంతో కూస్తూ ఉండేది. దానికి నెమలితో స్నేహం కుదిరింది. ఆహారాలను తింటూ ఆనందంగా గడిపేవి. పక్షులు, ఎన్నో జంతువులు నెమలి కోడి ని చూసి "స్నేహితులు అంటే అలా ఉండాలి రా" అని చెప్పుకునేవి.

ఒకరోజు నెమలికి కోడిపుంజుకి కొట్లాట వచ్చింది. నెమలి గొప్పా , కోడిపుంజు గొప్పా తెలుసు కోవాలనుకున్నాయి.
గడ్డి మేస్తున్న ఆవును అడిగాయి. మీరు చూస్తే మంచి మిత్రుల్లా ఉన్నారు. మీకు ఈ పాడు ఆలోచన ఎందుకు వచ్చింది.
అయినా మీరు ఇద్దరు గొప్పవారే. అది ఎలా సాధ్యం మాలో ఎవరో ఒకరే గొప్పవారు కదా అన్నాయి అమాయకంగా నెమలి కోడిపుంజు.

నెమలి అడవిలో ఉన్న పాములను తింటుంది. అందంగా ఉండి పురివిప్పి నాట్యం చేస్తుంది. చిన్న పిల్లలకు తన ఈకలను ఇచ్చి పిల్లలతో నెమలి స్నేహం చేస్తుంది.

కోడిపుంజు పౌరుషానికి చిహ్నం. ప్రతి రోజు మనుషులను లేపుతుంది. వీధులన్నీ తిరుగుతూ తన అందాలతో సంతోషాలను అదిస్తుంది.



అది కాదు మాలో ఎవరు గొప్ప తెలిస్తే ఇంకా బాగా ఉంటుంది కదా అన్నాయి. నెమలి కోడి పుంజు ఒకేసారి.
మీరు ఇద్దరూ సమానమే ఒక తల్లికి పుట్టిన ఇద్దరు బిడ్డల లాగా, మీరు మీ అందాలు, మీ పనులు, మీ నేర్పు అన్ని సంతోషాన్ని కలిగిస్తాయి.

అప్పుడే అక్కడికి వచ్చిన పిట్ట , పావురము , కోయిల ఆవు మాటలనే బల పరిచాయి. అడవిలో ఉండే మనకు ఎవరు గొప్ప అని అనుకోవద్దు. అందరము గొప్పే, అందరూ సమానమే, ఒకరికి ఒకరికి తోడు అవసరం ఎవరూ లేని జీవితం వ్యర్థం అంది కోయిల.

నెమలి నాట్యం , కోడి పుంజు కూతలు, నా పాటలు తావు ఈ అన్ని విద్యలు విద్యార్థులలో ఉంటాయి. కాబట్టి మన కంటే విద్యార్థులే గొప్ప. మనల్ని వారు మెచ్చుకుంటారు కదా అన్నవి నెమలి, కోడి పుంజు. అవును మనము ఇద్దరము గొప్పే ఏమంటావు మిత్రమా అని నెమలి , కోడి పుంజులు ప్రాణ స్నేహితులుగా మారాయి.

పెందోట వెంకటేశ్వర్లు, సిద్దిపేట
9440524546

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

## ఘనంగా నివాళి అర్పించిన చంద్రబాబు

## మహానాడుకు అడ్డంకులపై మండిపాటు

## ఎన్టీఆర్‌కు టిడిపి నేతల ఘననివాళి

## రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది ప్రత్యేక ముద్ర

## నక్కా ఆనంద్‌బాబు, అచ్చన్నాయుడు నివాళి

ఒంగోలు,మే28 : తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని.. తెలుగు ప్రజల పౌరుషం నందమూరి తారక రామారావు అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన చంద్రబాబు నివాళులు అర్పించారు. అంతకముందు ఆయన భారీ వాహన ర్యాలీతో అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. పేదవారికి ఏం కావాలో తెలుసుకుని అందించిన మహా వ్యక్తి. మహానాడులో భాగంగా సాయంత్రం బహిరంగ సభలో జిల్లా సమస్యలు ప్రస్తావిస్తా. ఒంగోలులో అభివృద్ధి జరిగిందంటే దామచర్ల జనార్దన్ కృషే. మహానాడు సభకు ఎవరూ రాకుండా ఉండాలని బస్సులకు అనుమతి



ఇవ్వలేదు. తప్పుడు రాజకీయాలను ప్రజలు ఆమోదించరని జగన్ తెలుసుకోవాలన్నారు. బహిరంగ సభకు రాకుండా అడ్డుకునేవాళ్లకు ఒక్కటే చెబుతున్నా. సాయంత్రం బహిరంగ సభకు ఎంతమంది వస్తారో చూడండని చంద్రబాబు అన్నారు. జనాలు రావాలనుకుంటున్న మహానాడుకు బస్సుల్ని ఇవ్వకుండా.. ప్రభుత్వం ఎవరూ లేని యాత్రకు బస్సుల్ని తిప్పుతోందని.. చంద్రబాబు ఎద్దేవా చేశారు. మహానాడుకు ఎవరూ రాకుండా అడ్డుకునేందుకు.. బస్సులకు అనుమతి ఇవ్వలేదన్నారు. తప్పుడు రాజకీయాలను ప్రజలు ఆమోదించరని జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. సినీ రంగంలో రారాజుగా విరజిల్లుతూ రాజకీయాల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ మేరకు దివంగత నేతకు ఆయన నివాళి అర్పించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని విధాలా నష్టపోతుందని విమర్శించారు. వైసీపీ నేతలు అభివృద్ధిని పక్కనపెట్టి కక్షసాధింపు చర్యలకు పాలపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కక్షసాధింపు చర్యలు మానుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని నక్కా ఆనందబాబు హితవు పలికారు. ఎన్టీఆర్ ఆదర్శ నేత అని ఆయన ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం తపించారని అన్నారు. అలాంటి ఆశయాలను నాయకులు కొనసాగించాలన్నారు. తెలుగుజాతికి ఇవాళ పర్వదినమని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభ చూపారని కొనియడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు. బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలన్నారు. కొందరికే పరిమితమైన అధికారాన్ని సామాన్యుల వద్దకు తీసుకువచ్చారన్నారు. తెలుగు జాతికి సేవ చేయాలని సినీ రంగాన్ని విడిచి పెట్టి ఎన్టీఆర్ రాజకీయంలోకి వచ్చారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో తెలుగు జాతికి ఎన్టీఆర్ మంచి పేరు తెచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అచ్చెన్నాయుడు, పలువురు టీడీపీ నేతలు నివాళర్పించారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాజకీయలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో చైతన్యం తెచ్చారని తెలిపారు. నేడు పిల్లకాకి సంక్షేమం కోసం మాట్లాడుతున్నారని.. సంక్షేమం అంటే ఆనాడు ఎన్టీఆర్ పెట్టినవే అని స్పష్టం చేశారు. ఆనాడు జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను ఏకం చేసి పోరాటం చేసిన ఘనత ఎన్టీఆర్‌దని గుర్తుచేశారు. రాష్ట్రంలో అరాచక, రౌడీ పాలన నడుస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలపై దాడులు, కుట్రలు జరుగుతున్నాయన్నారు. టీడీపీ అనేది పోరాటం పార్టీ అని ..మళ్లీ అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అవకాశం ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వెల్లడించారు. రాష్ట్రంలో అరాచక, రౌడీ పాలన నడుస్తుందని ఫైర్ అయ్యారు. రాజకీయం అంటే డైరెక్ట్ గా పోరాటం చేయాలని.. ప్రతి పక్ష పార్టీలపై దాడులు, కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. టీడీపీ అనేది పోరాట పార్టీ అని.. మళ్లీ అధికారంలోకి వచ్చి ఎన్టీఆర్ కు నివాళులు అర్పిస్తామన్నారు. దివంగత నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని, ఇందుకోసం కృషి చేయాలని టీడీపీ నేత, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు పిలుపు ఇచ్చారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని కొనియాడారు. వికేంద్రీకరణ, ఫెడరల్ వ్యవస్థ బలోపేతం కోసం పనిచేశారన్నారు. నేషనల్ ఫ్రంట్‌తో కేంద్రంలో ప్రత్యామ్నాయం తీసుకువచ్చారన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ పెద్దపీట వేశారని, కిలో బియ్యం రూ.2కే ఇచ్చారని కొనియాడారు. రైతు రుణాలు రద్దు, రూ.50కే హార్స్ పవర్ కరెంట్ అందజేసిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని పెద్దలు చెబుతున్నా.. సీఎం జగన్ రెడ్డి ప్రాథమిక విద్యలో తెలుగును తొలగించడం బాధాకరమని అశోక్ గజపతిరాజు అన్నారు.

# తెలంగాణ ధాన్యాగారంగా అభివృద్ధి

## వరిధాన్యం కొనుగోళ్లే ఇందుకు నిదర్శనం

## ప్రోత్సాహకాలతో పెరుగుతున్న పంటల దిగుబడి

హైదరాబాద్,మే28 : తెలంగాణలో ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా



ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఇదంతా ఓ వైపు గోదావరి ఉరుకులు పరుగులు.... సాగుతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచిందన్న కేంద్రం ప్రశంసలతో తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కనుంది. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమథనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందించింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపుతున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతేడాది చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యయసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యా గారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలిపోయిన అన్నదాతల జీవితాలు గట్టెక్కుతున్నాయి. రైతుబంధుతో పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరాతో వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులకు కెసిఆర్ శ్రీకారం చుట్టారు. కరోనా సంక్షోభంలో అన్నదాత ఆగం కావొద్దని ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలుచేసేందుకు ఊరూరా కొనుగోళ్లను ప్రారంభించారు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి తెలంగాణ రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. దేశచరిత్రలో ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ సాహసించని రీతిలో తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది.

# రూ.4,200 కోట్ల పెట్టుబడులు

## రాష్ట్రానికి ప్రముఖ కంపనీల రాక

## విజయవంతంగా ముగిసిన కేటీఆర్ పర్యటన

## పెట్టుబడులు తీసుకురావడంలో సక్సెస్

హైదరాబాద్,మే28: తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. విదేశీ పర్యటన సక్సెస్‌ఫుల్‌గా ముగిసింది. యూకే, దావోస్‌లో పది రోజులపాటు పర్యటించిన కేటీఆర్.. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. రాష్ట్రానికి కోట్ల విలువచేసే పెట్టుబడులను తీసుకొచ్చారు. యూకే, దావోస్ పర్యటనలో భాగంగా 45 వాణిజ్య, 4 రౌండ్ టేబుల్, 4 ప్యానెల్ సమావేశాల్లో పాల్గొన్నట్టు కేటీఆర్ ప్రకటించారు. మొత్తం తన పర్యటనలో 4వేల 200లకుపైగా పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. యూకె, దావోస్ పర్యటన విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన తన బృందానికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 18 నుంచి 22 వరకు కేటీఆర్ లండన్‌లో పర్యటించారు. లండన్‌లో భారత హైకమిషన్ సమావేశంతోపాటు ప్రవాస భారతీయులు, యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. పలు ప్రతిష్టాత్మక సంస్థల అధిపతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. లండన్ పర్యటన ముగించుకుని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఆ సదస్సులో వివిధ దేశాల రాజకీయ, అధికార, వ్యాపార ప్రముఖులతో ఆయన సమావేశం అయ్యారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అన్న అంశంపై ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. పలు అంతర్జాతీయ కంపెనీలతో మంత్రి కేటీఆర్ సమావేశమై తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.



# మంకీపాక్స్ నిర్ధారణకు ఆర్టీపిసిఆర్ కిట్.. అభివృద్ధి చేసిన చెన్నై సంస్థ



చెన్నై,మే28: మంకీపాక్స్ అందరినీ కలవర పెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. అయితే.. ఇన్ఫెక్షన్ ను గుర్తించేందుకు ఆర్ టి-పీసీఆర్ ఆధారిత కిట్ ను అభివృద్ధి చేయడం జరిగిందని చెన్నైకి చెందిన వైద్య పరికరాల సంస్థ ప్రకటించింది. మంకీపాక్స్ వ్యాప్తిపై పెరుగుతున్న ఆందోళన మధ్య, చెన్నైకి చెందిన వైద్య పరికరాల సంస్థ ట్రివిట్రాన్ హెల్త్‌కేర్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించడానికి రియల్ టైమ్ ఆర్‌టి-పిసిఆర్ ఆధారిత కిట్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. ఇది నాలుగు రంగుల్లో ఉంటుందని, ఈ కిట్ లో ఉన్న ఓ ట్యూబ్ ద్వారా.. పరీక్ష చేయవచ్చని తెలిపింది. మశూచీ, మంకీపాక్స్ ల మధ్యనున్న తేడాలను సైతం గుర్తిస్తుందని పేర్కొంది. దీనికంతటికీ కేవలం ఓ గంట సమయం మాత్రమే పడుతుందని సంస్థ తెలిపింది.

తడి, పొడి శ్వాబ్ శాంపిల్స్ ను వైరల్ ట్రాన్స్ పోర్ట్ మీడియాలో తీసుకుని టెస్టు చేయవచ్చని సంస్థ ప్రకటించింది. ఇదిలా ఉంటే ప్రపంచ వ్యాప్తంగా మంకీపాక్స్ కేసులు అధికమౌతున్నాయి. 20 దేశాల్లో మొత్తం 200 కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ శుక్రవారం ప్రకటించింది. ఈ సంఖ్యలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. లాటిన్ అమెరికాలో తొలిసారిగా ఈ వైరస్ ను గుర్తించారు. భారతదేశం కూడా అలర్ట్ అయ్యింది. ఈ వైరస్ ఇప్పటి వరకు 12 దేశాలకు విస్తరించినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. ఇప్పటి వరకు సుమారు 80 కేసులు నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. మంకీ ఫాక్స్ ను గుర్తించడం కోసం ఆర్టీ-పీసీఆర్ ఆధారిత కిట్ ను అభివృద్ధి చేసినట్లు ట్రివిట్రాన్ హెల్ కేర్ సంస్థ ప్రకటించింది. ఈ టెస్ట్ మసూచీ, మంకీ ఫాక్స్ మధ్యతేడాను గుర్తిస్తోందని అధికారులు ప్రకటించారు. మ దేశంలో రెండు మంకీ ఫాక్స్ కొత్త కేసులు నమోదైనట్లు వెల్లడించింది. స్పెయిన్ దేశం నుండి తిరిగి వచ్చిన ఇద్దరు వ్యక్తులకు శుక్రవారం పరీక్షలు చేయగా మంకీ ఫాక్స్ సోకినట్లు నిర్ధారణ అయిందని అర్జెంటీనా ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించారు. మంకీ ఫాక్స్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వైరస్ ప్రమాదకరమైనది అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, యూరప్ దేశాలలో ఈ వైరస్ ప్రబలుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ వైరస్ సోకి ఈ ఏడాది 57 మంది చనిపోయినట్లు సమాచారం

# తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లుతున్నది

సుపరిపాలనలో ఇక్కడ నివసిస్తున్న అన్ని మతాలు, కులాలు, ప్రాంతాలు,భాషలకు చెందిన వారంతా అన్నదమ్ముల మాదిరిగా ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు.శాంతిభద్రతలు సజావుగా ఉన్నందున, రాజకీయ సుస్థిరత ఉన్న కారణంగా దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయు మంత్రులు వివరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో మతకలహాలు జరిగేవి,తరచూ శాంతిభద్రతల సమస్య నెలకొనేది, ఇప్పుడు ఎటువంటి ఘర్షణలు లేవు, అన్నదమ్ముల మాదిరిగా సుఖ సంతోషాలతో



ముందుకు సాగుతున్నమన్నారు.దీంతో,దేశవిదేశాల నుంచి పెట్టుబడులు తరలి వస్తున్నాయు,అన్ని రంగాలలో తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా పురోగమిస్తున్నదు వివరించారు.మంత్రి కొప్పుల మాట్లాడుతూ,దళితబంధుతో ఎస్సీల జీవితాలలో వెలుగులు ప్రసరిస్తున్నాయన్నారు.అన్ని వర్గాల వారి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే దఅఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాలను పెద్ద ఎత్తున ప్రారంభించారు చెప్పారు.

ప్రముఖ జర్నలిస్ట్ వాసిరాజు ప్రకాశం 80ఏండ్ల వయసులో ప్రజలలో చైతన్యం పాదుగొల్పేందుకు గాను "మానవతా పరిమళం" డాక్యుమెంటరీ రూపొందించడం ప్రశంసనీయమన్నారు.ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి మాట్లాడుతూ, ప్రకాశం 50ఏళ్ల కిందటే "కాలం మారింది"అనే డాక్యుమెంటరీ తీసి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు తెలిపారు.ఇప్పుడు తీసిన "మానవతా పరిమళం"తెలుగులోనే కాక పలు భారతీయ భాషల్లో విడుదలైందు,విజయవంతమవుతుందన్నారు.డాక్యుమెంటరీకి సంబంధించిన బ్రోచర్ ను మంత్రులు ఆవిష్కరించి, ప్రకాశం, డైరెక్టర్ పద్మలకు శుభాభినందనలు తెలిపారు.

## ఒకే కుటుంబంలో నలుగురు అనుమానాస్పద మృతి

**ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు అనుమానం**

చెన్నై,మే28: ఒక కుటుంబంలోని నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా మరణించారు. అయితే వారు ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఈ ఘటన జరిగింది. పొజిచలూరు ప్రాంతంలోని ఒక ఇంట్లో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి, అతడి భార్య, ఇద్దరు పిల్లలు శనివారం ఉదయం అనుమానాస్పదంగా చనిపోయారు. పొరుగు కుటుంబాల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద అయిన ఆ వ్యక్తి తొలుత భార్యను, అనంతరం ఇద్దరు పిల్లలను చంపి చివరకు అతడు ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. వ్యాపారంలో ఆర్థిక నష్టాలను భరించలేక ఆ కుటుంబం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తున్నదని ఒక పోలీస్ అధికారి మీడియాకు తెలిపారు. నలుగురు కుటుంబ సభ్యుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఒకే కుటుంబంలోని నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా మరణించిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## కేసీఆర్ పాలనతో దగాపడ్డ తెలంగాణ

### ఇక్కడి అన్నదాతలకు చేసిందేమీ లేదు

### పంజాబ్ రైతులకు మాత్రం చెక్కులా

### మాజీ మంత్రి శ్రీధర్ బాబు విమర్శ




కరీంనగర్,మే28: నీళ్లు, నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పెత్తనం సాగిస్తున్నారని మాజీమంత్రి, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలను నిండాముంచి ఫాంహౌజ్‌కే పరిమిత మయ్యారన్నారు. సచివాలయానికి రాకుండా పాలన చేస్తున్న కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చినా మార్పు రాలేదన్నారు.ధాన్యం కొనుగోళ్లు సక్రమంగగా జరగగడం లేదని, రైతుల ఆందోళనలు పట్టించుకోకుండా వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను పట్టించుకోకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవడం టిఆర్ఎస్‌కే చెల్లిందన్నారు.

ప్రగతి భవన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటానని కెసిఆర్ చెప్పగలరా అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొండగట్టు బస్సు ప్రమాదంలో 64 మంది చనిపోయి 50 మందికి పైగా క్షతగాత్రులైతే ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించ లేదన్నారు. కానీ పంజాబ్ వెళ్లి రైతులు చెక్కులు ఇచ్చారని అన్నారు. అలాగే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్‌కు ఓట్లే తప్ప పేదల ప్రాణాల పట్టింపులేదని అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రాజెక్టుల పునరాకృతి పేరుతో దోపిడీ చేస్తున్న తెరాస ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దళితులు, ముస్లింలు, గిరిజనులు, విద్యార్థులు అందరినీ మోసం చేసి రాజకీయ అవినీతికి తెరలేపాడన్నారు. దళితులకు భూమి, రెండు పడకల గదుల ఇళ్లు, సింగరేణిలో కారుణ్య నియామకం ఏదీ జరగలేదన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలు పరిష్కారం కాకపోగా దోపిడీకి గురైందని ఆరోపించారు. తెలంగాణలో యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఇంకా ఉపాధి అవకాశాలు లేక కూలీ పనులు చేసుకునే పరిస్థితి ఉందని వాపోయారు. సింగరేణి భూగర్భ బొగ్గగనులు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి ఉపరితల గనులను తవ్విస్తూ బొందల గడ్డలుగా మార్చుతున్నారని మండిపడ్డారు. రామగుండం ప్రాంతానికి మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు, సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయిస్తామని ప్రకటించి ఎందుకు అమలు చేయించలేక పోయారని ప్రశ్నించారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక చర్యలు.. అభినదించిన డిజిపి

**పోలీస్ కమిషనర్లు,జిల్లా ఎస్పీలతో నేర సమీక్ష నిర్వహించిన డిజిపి**

జగిత్యాల మే 28 (ప్రజా మంటలు) : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడాుకి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలు రాష్ట్ర డిజిపి శ్రీ మహేందర్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక చొరవ తీసుకుంటున్న యూనిట్ అధికారులను మరియు వర్టీకల్స్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీలతో,కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నేర సమీక్షా సమావేశంలో డీజీపీ గారు మాట్లాడుతూ, పెండింగ్ కేసులు, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ



ఎస్టీ ,గ్రేవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారు అభినందించారు. కొత్త కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్ కేసులను సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారుల మ చేయాలన్నారు.కోర్టు కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా ట్రయల్ సమయంలో పోలీసు అధికారులు సంబంధిత కోర్టులకు వెళ్లి గ్రేవ్, నాన్ గ్రేవ్ మరియు మహిళలకి సంబంధించిన కేసులలో సాక్ష్యులను మోటివేట్ చేయాలు సూచించారు. కోర్టు స్టే ఉన్న కేసుల్లో జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకు సంబంధిత కోర్ట్ లకు హాజరై కేసును త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలు సూచించారు.

ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలు ప్రతి కేసుకు సంబంధించి ప్లాన్ అఫ్ యాక్షన్ రాయాలు దీకి సంబంధించి డీఎస్పీ లు ,యూనిట్ ఆఫీసర్ లు మానటర్ చేయాలు సూచించారు. సాంకేతికతను పూర్తి స్థాయిలో మియోగించుకుంటూ నేరాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉన్నదు సూచించారు. గంజాయి పూర్తి స్థాయి లో నిర్మూలించడాుకి అధికారులు ప్రత్యేక దఅష్టి సారించాలు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ శ్రీ రూపేష్ ఐపిఎస్ గారు, ఎస్పీ డీఎస్పీ రవీంద్ర కుమార్, ఏ ఒ అమర్నాథ్, ఎస్పీ, ఐటీ కోర్, జిల్లా క్రైమ్ ఇన్స్పెక్టర్లు శ్రీవాస్, సరిలాల్, దుర్గ, పాల్గన్నారు.

## బరితెగించిన కబ్జారాయుళ్లు

**అధికారులపై రాళ్లతో దాడి**

రంగారెడ్డి,మే28: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కబ్జా రాయుళ్లు బరితెగించారు. అక్రమ నిర్మాణాలను కూల్చడానికి వచ్చిన అధికారులపై రాళ్లతో దాడి చేశారు. జిల్లెలగూడలోని ప్రభుత్వ భూమిలో కొద్దిరోజులుగా కబ్జా రాయుళ్లు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాల గురించి తెలుసుకున్న అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు వచ్చారు. తమ నిర్మాణాలను కూల్చేవేస్తున్న అధికారులపై కబ్జారాయుళ్లు రాళ్లతో దాడి చేశారు. దౌర్జన్యంగా మున్సిపల్ అధికారుల ఫోన్లు లాగేసుకొని బెదిరించారు. కబ్జాదారులకు లోకల్ అధికార పార్టీ నాయకుడి సపోర్టు ఉన్నట్లు తెలుస్తోంది. కబ్జారాయుళ్లు అధికారులపై దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అయితే దాడి చేసిన వారిపై మున్సిపల్ అధికారులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. బడా రాజకీయ నేత ప్రమేయం ఉండటం వల్లే అధికారులు మౌనంగా ఉండిపోయారని స్థానికులు అనుమానిస్తున్నారు.

## ఎన్టీఆర్‌కు నాగం నివాళి

**టిఆర్ఎస్ నేతలది రాజకీయమని విమర్శ**

హైదరాబాద్,మే28: ఎన్టీఆర్ ఘాట్‌కు వచ్చే అర్హత టీఆర్ఎస్‌కు లేదని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జానార్దన్ రెడ్డి అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 99వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నాగం నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ సరిగా చేయకుంటే ఖాకీ బట్టలు వేసుకుని ఉద్యమం చేస్తానని హెచ్చరించారు. కేసీఆర్ ప్రతి నిర్ణయ కోణం రాజకీయం కోసం ఉంటోందని తెలిపారు. ఎన్టీఆర్‌కు ఉన్న లక్షణాల్లో కేసీఆర్‌కు ఒక్కటీ లేదని ఆయన విమర్శించారు. ఎనిదేళ్ళుగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను కేసీఆర్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది కోసమే మంత్రులు, ఎమ్మెలను ఎన్టీఆర్ ఘాట్‌కు పంపించారన్నారు. ఎన్నికల్లో చెప్పిన ప్రతి మాటను అమలు చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నేటి తరం నాయకులు ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం తన వంతు కృషి చేస్తానని నాగం జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ కారణ జన్ముడు

### ఆయన నిర్ణయాలన్నీ చారిత్రాత్మకమే

### పరుచూరిగోపాలకృష్ణ, తమ్మారెడ్డిల నివాళి

హైదరాబాద్,మే28: అలనాటి మహనీయుడు నందమూరి తారక రామారావు జన్మించి 100 ఏళ్ళు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ శత జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, అభిమానులు, రాజకీయ నాయకులు ఘనంగా ఉత్సవాలను జరుపుకుంటున్నారు. అదే సమయంలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కొందరు మీడియా ద్వారా తమ అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ సినీ రచయిత నటుడు పరుచూరి సోదరులలో ఒకరైన పరుచూరి గోపాలకృష్ణ ఎన్టీఆర్‌తో తనకున్న బంధం గురించి ప్రజల కోసం ఆయన చేసిన సేవ గురించి తెలిపారు. పరుచూరి మాట్లాడుతూ.. 'రాజకీయంగా వినూత్న పథకాలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని తెచ్చారు. ఎన్టీఆర్ మనతోనే ఉన్నారు. ఎన్టీఆర్ మీద రాసిన పుస్తకమే నా ఆఖరు పుస్తకం'..అన్నారు. ఎన్టీఆర్ మనతోనే ఉన్నారు. ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ..'ఆంధ్రుల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్. ఫిల్మ్ నగర్ రోడ్డుకు ఎన్టీఆర్ పేరు పెట్టాలి'..అని కోరారు. కాగా, ఈ ప్రత్యేకమైన రోజును నందమూరి కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. బాలకృష్ణ తన తల్లిదండ్రుల పేరు మీద సొంతగా నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఎన్టీఆర్ ఘాట్‌లో నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ ఘాట్‌లోని ఆయన సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. వారితోపాటు ఎన్టీఆర్ సమతీమణి లక్ష్మీపార్వతి కూడా నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలుగు జాతి గర్వించదగ్గ అసమాన ప్రతిభ కలిగిన నటుడు ఎన్టీఆర్ అని, తెలుగు సినిమా ఉన్నంతకాలం ఆయన పేరు ఉంటుందన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా పేరుగాంచారని చెప్పారు. ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించ నున్నారు. వేడుకల్లో తమ కుటుంబం నుంచి నెలకు ఒకరుచొప్పున కార్యక్రమాల్లో పాల్గొంటారని నటుడు బాలకృష్ణ చెప్పారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారానికి ఐదు సినిమాలు, రెండు సదస్సు నిర్వహిస్తామన్నారు. అలాగే నెలకు రెండు ఎన్టీఆర్ పురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు.

## నీలకంఠేశ్వరాలయ స్వామికి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వచ్చే నెల 4 నుంచి 9 వరకు ఆర్మూర్ లో సీహెచ్ కొండూరులో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి



వారి లోహమయ శిలా మయ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ పున్ణ ప్రారంభోత్సవం వేడుకల ఆహ్వాన పత్రికను నీలకంఠేశ్వరాలయ స్వామివారికి అందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.




## రాబోయే కాలంలో తెలంగాణలో ఎగిరేది బీజేపీ జెండానే

**టీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మడం లేదు**
**బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

హైదరాబాద్,మే28: రాబోయే కాలంలో తెలంగాణలో ఎగిరేది బీజేపీ జెండానే అని.. కాంగ్రెస్ దీపంలో ఢిల్లీలోనే ఆరిపోయిందని.. తెలంగాణలో వచ్చే అవకాశమే లేదని.. టీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మడం లేదని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రళయం వస్తుందని అన్నారు. అద్వానీ రథయాత్ర చేసి ఆర్టికల్ 370 రద్దు చేయాలని, రామ మందిరం నిర్మించాలని యాత్ర చేశారని.. మోదీ నాయకత్వంలో ఈ రెండు సాధ్యమయ్యాయని అన్నారు. ట్రిపుల్ తలాక్ వ్యతిరేఖంగా బీజేపీ ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రజా వ్యతిరేక, ప్రజా కంఠక ప్రభుత్వంపై బీజేపీ పార్టీ కొట్లాడుతుందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ ప్రభుత్వం అని విమర్శించారు. తెలంగాణలో నేనే రాజును, నేనే చక్రవర్తిని, నేనే సీఎం అని నేను ఏం చేసిన చెల్లబాటు అవుతుందని అనుకుంటున్నారని%ాా%ఇది అంతం కావడానికి తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలి అని అన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీస్ స్టేషన్లకు పిలుస్తున్నారని, కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో మన అధికారం మాత్రమే ఇలాంటి దుర్మార్గాలకు చరమగీతం పాడుతుందని అన్నారు.

## బోనీకపూర్ క్రెడిట్ కార్డు నుంచి 4 లక్షలుచోరీ

ముంబై,మే28: ఫిల్మ్ ప్రొడ్యూసర్ బోనీ కపూర్ క్రెడిట్ కార్డు నుంచి సుమారు 4 లక్షల చోరీ జరిగింది. ఫిబ్రవరి 9వ తేదీన తన అకౌంట్ నుంచి 3.82 లక్షలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు బోనీ కపూర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయిదుసార్లు ఆ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. ముంబైలోని అంబోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద ఈ కేసును ఫైల్ చేశారు. తన బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా అయినట్లు తెలుసుకున్న బోనీ కపూర్ దీని గురించి బ్యాంక్ వద్ద సమాచారం కోరారు. ఆ తర్వాత ఆయన పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చారు. తనను ఎవరూ క్రెడిట్ కార్డు వివరాలు అడగలేదని, కనీసం ఫోన్ కాల్ కూడా రాలేదన్నారు. బోనీ కపూర్ క్రెడిట్ కార్డు వాడుతున్న సమయంలో సైబర్ నేరగాళ్లు డేటాను చోరీ చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బోనీ అకౌంట్ల ఉన్న డబ్బు గురుగ్రామ్‌లోని ఓ కంపెనీ అకౌంట్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.




## జనగామలో ఎన్‌టిఆర్ జయంతి

**జనగామ మే 28 (ప్రజామంటలు):** తెలుగుదేశం పార్టీ తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సుద్దాల సురేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 100 వ పుట్టిన రోజును అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్ర పటానికి పూలమాల వేసి పలు చోట్ల స్వీట్స్ పండ్లు పంచి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల నవీన్ గౌడ్, బల్నే రమేష్, జంగిటి నర్సింహులు, గోల్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



ఒంగోలులో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రాంగణంలో 'జనగామ తెలుగు తమ్ముళ్ళ సందడ

### సామాన్యులకు రాజకీయ
## చైతన్యం కలిగించిన ఎన్టీఆర్

**సికింద్రాబాద్ మే 28 (ప్రజామంటలు):** ప్రభుత్వాలు, రాజకీయాలు, చట్టాలపై కనీసం అవగాహన లేనికాలంలో సామాన్యులకు ఆశాకిరణంలా వెలిగిన స్వర్గీయ నందమూరి తారకరామారావు నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని జాతీయ ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బేగంపేటలో ఎన్టీఆర్ శతజయంత్రి ఉత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వరకు రాజ్యాధికారం దాదాపుగా అగ్రవర్ణాలకే పరిమితమైన కాలంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని అతి సామాన్యులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రి, కార్పొరేషన్ తదితర పదవులు ఇచ్చిన నిస్వార్థ నాయకుడు ఎన్టీఆర్ అని, ఇలాంటి గొప్ప నాయకులను మరెక్కడా




చూడలేమన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్టు , మంత్రి పదవులు పొందిన నాటి సామాన్యులు, ఆ తర్వాత నాయకులుగా మారి నేడు తెలుగుదేశాన్ని వీడి మరోపార్టీలోకి వెళ్ళి బడా నాయకులుగా చెలామణి అవుతున్నారని, వీరందరికి రాజకీయ బిక్ష పెట్టింది ఎన్టీఆర్ మాత్రమేనన్న వాస్తవాన్ని మరవకూడదని, ఇది ఒక చెరగని చరిత్ర అని అన్నారు.

### శివాలయానికి భూ దానం చేసిన
## 'రేగొండ కుటుంబ సభ్యులు'

**గొల్లపల్లి మే 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం తిరుమల పురం గ్రామంలో శివాలయం నిర్మాణం కొరకు గ్రామస్తులు అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా స్థల సేకరణకు వెళ్లగా గ్రామానికి చెందిన కీ.శే. రేగొండ రామయ్య మధురవ్వ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, కూతురు ముందుకు వచ్చారు. వీరు వ్యాపారరీత్యా పట్టణంలో ఉంటున్నారు కానీ కన్న ఊరు, ఉన్న ఊరు



మీద మమకారంతో వారికున్న భూమిలో నుండి రెండు గంటల భూమిని శివాలయం నిర్మాణం కొరకు విరాళంగా గ్రామ సర్పంచ్ ఏరవేణి రమేష్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ అంజవ్వ మల్లయ్య మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య సమన్వయ సమితి అధ్యక్షులు హనుమాన్ల గ్రామ శాఖ అధ్యక్షులు బరిగెల నరేష్, భైన మల్లయ్య, అంజయ్య, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మొత్తం చెడిపోయిన
## కాలనీలోని సీసీ రోడ్లు

**మల్యాల మే 28 (ప్రజామంటలు):** మల్యాల 10వ వార్డులో మిషన్ భగీరథ పైపుల కోసం మూడేళ్ల క్రితం సీసీ రోడ్లు కాలనీలో మొత్తం చెడిపోయాయి. భగీరథ నీళ్లు కూడ రావట్లేదు. ఈ విషయంపై అనేక సార్లు గ్రామ సభలలో కార్యదర్శి, సర్పంచ్ కి చెప్పినా కానీ ఎస్సీ కాలనీ పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారనీ వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి ఆరోపించారు. గ్రామంలో అవసరం లేని చోట్ల రోడ్లపై రోడ్లు వేస్తున్నారు, అవసరం లేని చోట్ల డ్రైనేజీ లు నిర్మిస్తున్నారు. కాలనీ విషయం వచ్చే సరికి కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారనీ అన్నారు. గతంలో నేను కార్యదర్శి పై గ్రామ పంచాయతీలో జరిగిన కొన్ని విషయాల పై ప్రశ్నించినందుకు గాను కార్యదర్శి,నాపై వివక్ష అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం చేసి, కాలనీపై వివక్ష చూపుతున్నారు. ఈ విషయంపై అధికారుల కు పిర్యాదు చేసిన కనీసం విచారణ జరిపించలేదని అన్నారు. ఇప్పటికీ అయిన అధికారులు ఎస్సీ కాలనీని సందర్శించి పరిస్థితులు తెలుసుకొని, పాడయిపోయిన డ్రైనేజీలు, రోడ్లు తొలగించి, వాటి ప్లేస్ లో కొత్త నిర్మాణాలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.'



### అన్నదాన సేవా కార్యక్రమం చేస్తున్న
## ఓల్లోజీ శ్రీనివాస్‌కు ఆత్మీయ సన్మానం

**కరీంనగర్ మే 28 (ప్రజామంటలు):** 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే నినాదంతో కరీంనగర్ నగరంలో వివిధ శుభకార్యాలలో మిగిలిన అన్నాన్ని స్వంతంగా తన ఆటోలో సేకరించి పేద ప్రజలు నివసించే వివిధ కాలనీలలో పేద ప్రజలకు పంచుతూ కడుపు నిండా భోజనం పెట్టి అన్నదాన సేవా కార్యక్రమం చేస్తున్న ఓల్లోజీ శ్రీనివాస్ నిరశ్రయులకు అదేవిధంగా ఒక్క పూటకు కూడ భోజనం నోచుకోని వారిని వారు కడుపు నిండ అన్నం పెట్టాడం అభినందనీయం అని తాను ఒక క్షౌరవృత్తిలో పని చేస్తూ దానిలో వచ్చిన డబ్బులలో ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేయడం నాయీబ్రాహ్మణ సమాజం అంతా కుడా ఓల్లోజీ శ్రీనివాస్ సేవా కార్యక్రమాలను అభినం



నాయీను తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ నగర శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు ఆద్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ హాజరై మాట్లాడుతూ.... ఓలోజీ శ్రీనివాస్ నిత్యం కరీంనగర్ నగరంలో శుభ కార్యక్రమాలలో మిగిలిన అన్నాన్ని తనే స్వయంగా సేకరించి నగరంలో ఉన్నటువంటి పేద ప్రజలకు ఏ ఆధారం లేక వివిధ చౌరస్తా లలో కాలం గడుపుతున్న దిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానాల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, నగర కోశాధికారి శ్రీరాముల రమేష్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల లక్ష్మయ్య, జిల్లా నాయకులు మల్లెంకి శ్రీనివాస్, శ్రీరాముల వేంకటేశ్వర్లు, సమ్మెట లక్ష్మణ్, కోత్వల ఆశోక్, గర్శకుర్తి విద్యాసాగర్, గుంజపడుగు మహేందర్, అవుదుర్తి రాజు, గుంజపడుగు సురేష్, కోత్వల అంజనేయులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**జనగామ మే 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం విజయ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమేంద్ర రెడ్డి మాట్లాడుతూ




తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పక్కనపెట్టి కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలుగా మంత్రులుగా ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులను నట్టేట ముంచారని, అదే విధంగా ల్యాండ్ పూలింగ్ పేరుతో నిరుపేద రైతుల భూములను లాక్కొని రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఈ ల్యాండ్ పులి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి ఎదిగిందని, రెండువేల 23 జరిగే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి, రమేష్, గాడి పల్లి ప్రేమలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌద రమేష్, శివ రాజ్ యాదవ్, రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, బీజర్ బీరప్ప, వెంకటేష్, పేరుమల్ల, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్ర గుప్తా, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జ నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సొమిడి వెంకటరెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మైపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ నీలం కోటి రాజు, మండల పార్టీ అధ్యక్షులు జిల్లా ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను వేధించే వాళ్ళకి హెచ్చరిక ఈ తీర్పు

### హరిద్వార్ ఎస్‌డీఎం కోర్టు సంచలనాత్మక తీర్పు

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** తల్లిదండ్రులను పోషించకుండా వారినీ వేధిస్తున్న పిల్లలకు చెంపపెట్టు లాంటి తీర్పు హరిద్వార్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు ఇచ్చిందని న్యాయవాది, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. తాము కట్టించిన ఇంట్లోనే ఉంటూ.... తమను వేధిస్తున్నారని కొందరు తల్లిదండ్రులు హరిద్వార్ ఎస్‌డిఎం కోర్టును ఆశ్రయించారు. వాళ్ల వాదనలు విన్న హరిద్వార్ కోర్టు చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. తల్లిదండ్రులు కూడబెట్టిన ఇంటి నుంచి వెళ్లిపోమని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను పాటించకుంటే పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం ప్రకారం ఏ వ్యక్తి అయినా తమను సరిగా చూసుకోని, సంరక్షించని పిల్లలపై ఎస్.డి.ఎం. కోర్టులో ఫిర్యాదు చేయవచ్చు.

చట్టంలోని సెక్షన్ ప్రకారం ఎస్.డి.ఎం. తరపున విన్నవించిన తర్వాత వాళ్ల వాదనలో న్యాయం ఉంటే పిల్లలు ఇంటి నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. అలాంటి ఓ పిటిషన్‌పై హరిద్వార్ ఎస్.డి.ఎం. కోర్టు తీర్పు చెప్పింది. తమను పిల్లలు వేధిస్తున్నారని ఆరుగురు సీనియర్ సిటిజన్లు హరిద్వార్ ఎస్‌డీఎం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం ఎస్.డి.ఎం.కోర్టు న్యాయమూర్తి పురాన్ సింగ్ రాణా ఈ కేసులను విచారించారు. జ్వాలాపూర్, కంఖాల్, రావాలి మెహదూద్ తమ పిల్ల లపై పిటిషన్ వేశారు. తాము పిల్లలతో కలిసే ఉంటున్నామని కానీ తమకు ఫుడ్ పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారని కోర్టుకు తెలిపారు. అడిగితే కొట్టి హింసించారన్నారు. ఈ పరిస్థితులలో తమ వృద్ధాప్య జీవితం నరకప్రాయంగా మారిందన్నారు. తమ పిల్లల నుంచి ఉపశమనం కలిగించాలని ఈ మూడు వృద్ధ జంటలు కోర్టును ఆశ్రయించాయి. పెద్దల పిటిషన్‌ను విచారించిన పురన్ సింగ్ రాణా... మొత్తం ఆరు కేసుల్లో తల్లిదండ్రుల ఆస్తిపాస్తుల నుంచి పిల్లలకు చెందకుండా చేయాలని తీర్పు చెప్పారు. 30 రోజుల్లోగా వాళ్లు ఉంటున్న తల్లిదండ్రులకు అప్పగించి ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వీళ్లెవరూ ఇళ్లు ఖాళీ చేయకుంటే సంబంధిత స్టేషన్ ఇన్‌ఛార్జ్‌లపై చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు.

**మోసం కేసుల్లో సత్వర నిర్ణయం:**
మోసపూరితంగా తల్లిదండ్రుల ఆస్తిని కుమారుడు తన పేరున రాయించుకొని వేధిస్తున్నారని, ఇలాంటి కేసుల విచారణ కూడా చివరి దశలో ఉందని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పురన్ సింగ్ రాణా ఆ తీర్పులో స్పష్టం చేశారనీ హరి అశోక్ కుమార్ తెలిపారు.

## ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### ఎంఆర్ఓకు వినతిపత్రం అందించిన సిపిఎం నాయకులు

**తరిగొప్పుల మే 28 (ప్రజామంటలు):** మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన చేసి ఎమ్మార్వోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా భూక్య చందు నాయక్ మాట్లాడుతూ.... నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రాష్ట్ర ప్రభుత్వము విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పేదలపై భారాలు సంపన్నులకు రాయితీలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు .ప్రజల కష్టార్జితం తో కూడబెట్టుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. పనుల మీద పన్నులు వేస్తూ ప్రజల నడ్డివిరిచే విధంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. పెరుగుతున్నా నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ అదుపు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాండ్యల అంజయ్య, నాయకులు కలకుంట్ల కరుణాకర్, నిల భాస్కర్, మ్యాక రవి, కలకుంట్ల పర్షి, చింతల బుచ్చయ్య, నరేష్, నర్సింహులు, మ్యాక కోటి, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణ పద్మశాలి సంఘ సర్వసభ్య సమావేశం

### కొత్త పాలక వర్గం ఏర్పాటు చేయాలని తీర్మానం

**జనగామ మే 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రం కళ్లెం రోడ్ కు ఉన్న మార్కండేయ దేవాలయంలో జనగామ పట్టణ పోపా అధ్యక్షులు భోగ రాందయాకర్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన మార్కండేయ దేవాలయానికి సంబంధించిన లావాదేవీలు సభ్యులకు వివరించి అందరి ఆమోదంతో కమిటీని రద్దు చేసి మళ్ళీ కొత్త పాలక వర్గం ఏర్పాటు చేయాలని సర్వసభ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం జనగామ పట్టణ పోపా అధ్యక్షులు భోగ రాందయాకర్ చేసిన సేవలకు కులబందవులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత టి.సి. సొసైటీ జనగామ అధ్యక్షుడు గుర్రం నాగారాజు, పోపా గౌరవ అధ్యక్షుడు మచ్చ బాలనర్సయ్య, ఎనగందుల బిక్షపతి, భావన రుషి, ఎనగందుల లక్ష్మీనారాయణ, బిట్ల భాస్కర్, కందుల సురేందర్, మంగళంపెల్లి జనార్ధన్, గూడేల్లి సత్యనారాయణ, దూడక నవీన్, ఏల సురేష్, పిట్టల సతీష్, మద్రాసు ఎల్లయ్య, మద్రాసు యాదగిరి, శ్రీకాంత్, చింతకింది మల్లేశ్, ఎక్కలదేవి సింహాద్రి, మంచు అశోక్, బిట్ల శంకర్, నల్ల ఆంజనేయులు, బిర్రు సిద్ధులు, దొంతుల వెంకన్న, కాముని వేణుగోపాల్ పాల్గొన్నారు.





భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగా బండి గోపాల్‌ని నియామకం. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు వై బాలు, మండల ప్రధాన కార్యదర్శి సుంచూ రణధీర్

## అధిక ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్

### - ఎమ్మార్వోకు మెమోరాండం అందించిన రమేష్

**చిల్పూర్ మే 28 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వో గారికి డిమాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హద్దు, అదుపు లేకుండా పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర నిత్యావసర ధరలు తగ్గించాలని, మరియు 18 రకాల నిత్యావసర సరుకులు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించాలనీ చిల్పూర్ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపియం చీల్పూర్ మండల కార్యదర్శి సాధం రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎన్నకూస కుమార్, క్రిష్ణాజిగూడెం గ్రామ కార్యదర్శి సాధం (కొత్తగొల్ల) శ్రీనివాస్, సాధం చెంద్రయ్య, నారభోయిన బిక్షపతి, సాధం రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**చిగురుమామిడి మే 28 (ప్రజామంటలు):** మండలంలోని 17 గ్రామాల గాను మూడు పదవ తరగతి పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయగా 140 మంది విద్యార్థుల కు గాను చిగురుమామిడి ప్రభుత్వ పాఠశాలలో 81 మంది విద్యార్థులు జూనియర్ కళాశాలలో 140 విద్యార్థులు ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో 70





మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. ఒక ప్రభుత్వ కళాశాలలో మాత్రం ఒక విద్యార్థి మొదటి నుండి పరీక్షలకు హాజరు కాలేదు అని మండల విద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు ప్రశాంత వాతావరణంలో ఇలాంటి ఘటనలు జరగకుండా పూర్తి కావడంతో మండల ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు. ఈనెల 23 న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం తో ముగిసాయి. ప్రతి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధిస్తూ ఎప్పటికప్పుడు సెంటర్లను పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు శనివారం మధ్యాహ్నం తో పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సెంటర్ల నుండి ఒకరికి ఒకరు వీడ్కోలు పలుకుతూ ఆనందంతో వెళ్లడం విశేషం.

### లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో
## అల్పాహారం, మజ్జిగ వితరణ

**జనగామ మే 28 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ సభ్యులు లయన్ నాగమల్ల సంతోష్ అరుణ జ్యోతి దంపతుల వివాహ



మహోత్సవ సందర్భంగా జనగామ బస్టాండ్ సమీపంలోని ధనలక్ష్మి స్టీల్ షాప్ ఆవరణలో అల్పాహారం, మజ్జిగ (బట్టర్ మిల్క్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్ తో పాటు తక్షణ పూర్వ అధ్యక్షులు లయన్ గట్టు వెంకటేశ్వర్లు, కోశాధికారి లయన్ బిజ్జాల నవీన్ కుమార్, లయన్ గొడిశాల శివరామకృష్ణ,లయన్ గట్టు అమర్నాథ్, లయన్ నాగమల్ల సంతోష్, తాడురి సంతోష్ రాజు, బజ్జూరి శ్రీను, మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం ఎదురుగా మెట్ల నిర్మాణం

### భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. రాజయ్య

**చిల్పూర్ మే 28 (ప్రజమంటలు):** మండలం లోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీదర్ రావు ఆధ్వర్యంలో రాజగోపురం ఎదురుగా నిర్మించే మెట్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సందర్శించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు ఆలయ చైర్మన్ మరియు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజగోపురం ఎదురుగా నూతనంగా నిర్మించే మెట్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు ఆలయ అర్చకులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు



**ధర్మపురి మే 28 (ప్రజామంటలు):** పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో శనివారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురి లోని, సమస్త భారతావని లోనే అపు రూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన వైశాఖ మాస సందర్భంగా రుద్రాభిషేకం, మన్య సూక్తం, ఆయు సూక్తం, యమ సూక్తంతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు అర్చకులచే నిర్వహించారు. కార్య క్రమంలో దేవస్థానం దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ అర్చకులు వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, బొజ్జ సంతోష్ కుమార్, ప్రదీప్ కుమార్ మరియు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఐకెపీ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్

కోహెడ మే 28 (ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ మరియు ఆరేపల్లి వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం హన్మంతరావు. వారి వెంట కోహెడ మండలం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



ఉన్నారు. ఐకెపి సెంటర్ ల నుండి వడ్ల కొనుగోలు తొందరగా పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా లారీలతో తొందరగా పంపించే విధంగా చూడాలని హుస్నాబాద్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, ఐకెపి సిబ్బంది కి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోహెడ ఎంపీడీవో కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది డిటి రమేష్ కుమార్, ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్ మే 28 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా వడ్డెర కాలనీలోని కిశోర బాలికలకు, మహిళలకు బయోడిగ్రేడబుల్ నాప్కిన్ల వాడకం వ్యక్తిగత పరిశుభ్రత పై మండల తహసీల్దార్ అవగాహన కల్పించారు. తహసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ.... నెలసరి సమయంలో మహిళలు



తప్పకుండా బయోడిగ్రేడబుల్ నాప్కిన్ లను వాడాలని దీనివలన గర్భాశయ వ్యాధులు రాకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా బయోడిగ్రేడబుల్ నాప్కిన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయితీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఐకేపీ సిఏ, మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మెట్ పల్లి మే 28 (ప్రజామంటలు):** మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులు మండుటెండల్లో పరీక్షలు రాస్తున్నందున నిఖిల్ భరత్ కాన్వెంట్ స్కూల్, వెల్లుల్ల రోడ్డు లో లయన్స్ క్లబ్ చలివేంద్ర కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... గత



మూడు రోజుల నుండి వివిధ పదోతరగతి పరీక్షలు రాస్తున్న వివిధ స్కూల్ సెంటర్లలో విద్యార్థిని, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్ సెక్రెటరీ సబ్బని చంద్రశేఖర్, మహర్షి, ఆల్ రౌండర్ గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు

### - కైవసం చేసుకున్న గుర్రం దయాకర్

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన గుర్రం



దయాకర్ ప్రపంచంలో సూక్ష్మ పద్దతిలో అతి చిన్నదైన ఎలుకలు పట్టె యంత్రంని తయారు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కైవసం చేసుకున్న దయాకర్ ను సన్మానించి అభినందించిన జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. జగిత్యాలలో మొట్టమొదటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన వ్యక్తిగా దయాకర్ నిలిచారని వారిని అభినందించారు. వారి వెంట పద్మశాలి సంఘ నాయకులు ఆకుబత్తిని శ్రీనివాస్, భోగ రాజు, దాసరి ప్రవీణ్, గణేష్ మొదలగు వారు ఉన్నారు.

# కరీంనగర్‌లో టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

## అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఆలయ పరిశీలన

**కరీంనగర్ మే 28 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో కరీంనగర్లో టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి మందిర నిర్మాణం అతి త్వరలోనే కార్యరూపం దాల్చబోతుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నిధులతో వారి ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన స్థానిక



ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, నమస్తే తెలంగాణ సీఎండీ దీవకొండ దామోదరరావు, టిటిడి బోర్డు తెలంగాణ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు లు అమరావతిలో నిర్మాణంలో ఉన్న వెంకటాచల టిటిడి ఆలయాన్ని సందర్శిం చారు. ఎకరం విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఆలయ ప్రాంగణాన్ని అణువణువు పరిశీలించారు. ఆగమ, వాస్తు శాస్త్రం, ఆలయ నిర్మాణ శైలి, గర్భాలయం, అంతరాలయం, అర్థ మండపం, మహా మండపం, ముఖమండపం, గరుడాళ్వార్ సన్నిధి, ధ్వజస్తంభం, బలిపీఠం, తూర్పు రాజ గోపురం, ఉత్తర ద్వారం, ప్రాకార మండపాలు తదితర నిర్మాణ విశిష్టతలను ఆలయ స్థపతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో జూబ్లీహిల్స్ టిటిడి ఆలయంతో పాటు కొన్ని ఇతర ఆలయ నిర్మాణాలను సైతం పరిశీలించారు మంత్రి గంగుల కమలాకర్. కరీంనగర్ నగరం నడిబొడ్డున 100 కోట్ల విలువ చేసే పది ఎకరాల స్థలాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ టిటిడి ఆలయ నిర్మాణం కోసం ఇదివరకే కేటాయించారు, ఈ ఆలయ నిర్మాణానికి టిటిడి బోర్డు సైతం గతంలోనే ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్థల మంజూరు పత్రాలను అందుకున్న మంత్రి గంగుల. గతంలో జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయాన్ని పరిశీలించారు. అందులో భాగంగా ఈరోజు నిర్మాణంలో ఉన్న అమరావతి ఆలయాన్ని సందర్శించారు. దాదాపు రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలో కలియ తిరిగిన మంత్రి గంగుల సారథ్యంలోని బృందం శిలలను ఎక్కడి నుండి తెప్పిస్తున్నారు, ఎంత మంది శిల్పులు పాల్గొంటున్నారు. ఎన్ని రోజుల్లో ఆలయ నిర్మాణం పూర్తవుతుంది. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే ఆలయం స్థపతులుగా పనిచేస్తున్న టీటీడీ ప్రధాన స్థపతి మునిస్వామి రెడ్డి, సహాయ స్థపతి కృష్ణారావు లను తమ వెంట కరీంనగర్ కు తోడ్కొని వెళ్లారు. రేపు టీటీడీ స్థపతులు, కరీంనగర్ రెవెన్యూ యంత్రాంగం, యాదాద్రికి పనిచేసిన ఆనంద్ సాయి తదితరులు కరీంనగర్లో ఆలయ నిర్మాణం జరగబోయే స్థలాన్ని పరిశీలించి డిజైన్లు ఇవ్వాల్సిందిగా మంత్రి గంగుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బృందాన్ని స్థానిక ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల వివరిస్తూ సీఎం కేసీఆర్ గొప్ప దార్శనికులు, ధార్మికులు అని, ధర్మ పరిరక్షణ లో ముందుంటారని యాదాద్రి ఆలయాన్ని అత్యంత తక్కువ సమయంలో అత్యద్భుతంగా మలిచిన విధానమే దీనికి నిదర్శనమన్నారు. జూబ్లీహిల్స్ టీటీడీ వెంకటేశ్వర స్వామి ఆలయం సైతంఅత్యద్భుతంగా తీర్చిదిద్దారు అన్నారు, నేడు సందర్శించిన అమరావతి ఆలయం కన్నా మరింత సుందరంగా, మరింత విశాలంగా ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆలయాన్ని నిర్మిస్తామన్నారు, ఇప్పటికే పూర్వ కరీంనగర్ జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాలేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు దీటుగా కరీంనగర్ టిటిడి ఆలయం ఉండబోతుంది అన్నారు. కరీంనగర్ లో స్థల కొరత లేదని మరింత విశాలంగా భక్తులకు ఆధ్యాత్మికత సుగంధాలు వెదజల్లేలా కరీంనగర్ ఆలయం ఉండాలని బోయిన్పల్లి వినోద్ కుమార్ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో కరీంనగర్ టీటీడీ ఆలయం తప్పకుండా మరో సుందర క్షేత్రం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు దీవకొండ దామోదరరావు, జీ.వి భాస్కర్ రావు. అంతకుముందు సూర్యాపేట జిల్లా యంత్రాంగం మంత్రి గంగుల బృందానికి సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ తో పాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, నమస్తే తెలంగాణ సీఎండీ దీవకొండ దామోదరరావు, టిటిడి తెలంగాణ లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ జి. వి భాస్కర్ రావు, టీటీడీ స్థపతులు ముని స్వామి రెడ్డి, కృష్ణారావు, ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తలసానిది దివాళ కోరు రాజకీయం

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ద్వజం

**సికింద్రాబాద్, మే 28 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజక వర్గంలోని సికింద్రాబాద్ ఉజ్జయిని శ్రీమహంకాళి అమ్మవారిని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి శనివారం పార్టీ శ్రేణులతో కలసి దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... కొద్ది రోజుల క్రితం ఉజ్జయిని



మహంకాళి ఆలయంలో మరో అమ్మవారి విగ్రహం పెట్టడానికి నిర్ణయించిన మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, తమతో పాటు అన్ని వర్గాల నుంచి వచ్చిన వ్యతిరేకతతో ఇప్పుడు మాట మార్చి అలాంటిదేమి లేదనడం ఆయన దివాళ కోరు రాజకీయానికి నిదర్శనమని అన్నారు. పైగా తాము విగ్రహాలతో రాజకీయాలు చేస్తున్నామని చెప్పడం వింతగా ఉందన్నారు. కొద్ది రోజుల క్రితం తాము విగ్రహ మార్పుపై ఈవోను, ఆలయ పూజారిని అడిగితే మంత్రి ఆదేశాల మేరకు విగ్రహ పనులు చేస్తున్నామని మీడియా సమక్షంలో చెప్పారని గుర్తు చేశారు. మంత్రి అయి ఉండి అబద్దాలు ఆడటం పద్ధతికాదన్నారు. లేనిపక్షంలో అధికారులు అబద్ధం ఆడారా..? తేల్చాలని డిమాండ్ చేశారు. ఇక అమ్మవారి విగ్రహం మార్పు కోసం కొందరు దళారులు రూ 20 లక్షల వరకు విరాళాలు సేకరించినట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ఆలయాన్ని సందర్శించిన సమయంలో ఆయన్ని గర్భాలయంలోకి తీసుకెళ్ళి ద్వారాలు మూసివేసి, ఏకాంతంగా మంతనాలు జరిపిన ఆలయ పూజారి వేణుమాధవ శర్మపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ ను కోరారు. అమ్మవారి విగ్రహంతో పాటు మహాయంత్రాన్ని కూడ ఈవో ఆర్డర్ ఇచ్చినట్లు తెలిసిందన్నారు. దీనిపై కూడ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో భక్తజనంతో కలసి ఉద్యమం చేస్తామన్నారు.

**గాంధీ విగ్రహ చరిత్ర తెలియని మంత్రి తలసాని:**

సికింద్రాబాద్ ఎంజీ రోడ్డు లోని మహాత్మా గాంధీ విగ్రహం పంచలోహ విగ్రహం అని తాము చెప్పే వరకు తెలియని మంత్రి నిన్న ఎంజీ రోడ్డుకు వచ్చి తనకు చరిత్ర అంతా తెలిసినట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఎద్దేవా చేశారు. సుందరీకరణ పేరుతో చారిత్రక, ప్రపంచంలోనే మరెక్కడ లేనటువంటి పంచలోహ గాంధీ విగ్రహాన్ని కదిలించి, మరో విగ్రహాన్ని పెట్టడానికి ప్రయత్నాలు మొదలు పెట్టిన మంత్రి తలసాని అన్ని పక్షాల నుంచి, కాంగ్రెస్ నుంచి పెద్దగా వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గి ఈరోజు సుద్దులు చెబుతున్నారని విమర్శించారు. చారిత్రక గాంధీజీ విగ్రహ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించడం అభ్యంతరకరంగా ఉందన్నారు. అక్కడ పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయవద్దని కోరారు. పవిత్ర పంచలోహ గాంధీజీ విగ్రహ ప్రాంతంలో టాయిలెట్స్ ను నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. 1951 లో నెహ్రూ ప్రారంభించిన గాంధీ పంచలోహ విగ్రహ దాతలు అంజయ్య గౌడ్ ఫ్యామిలి మెంబర్స్ ను ఇన్ని రోజులుగా కలవని మంత్రి తలసాని, ఆకస్మాత్తుగా తన నిర్ణయం మార్చుకున్న తర్వాత వారిని తీసుకురావడం ఆయన తెలివితేటలకు నిదర్శనమన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని, పాతకాలం నాటి జిమ్మిక్కులు, ట్రిక్కులు ప్రస్తుత వాట్సాప్ , ఇన్స్టాగమ్, ట్విట్టర్ కాలంలో పనిచేయవన్న వాస్తవాన్ని ఇప్పటికైన మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గుర్తు పెట్టుకొని, మెలగాలని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి హితవు పలికారు.

**సీసీ కెమెరాలు, నిఘా పెట్టండి:**

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తాను అనుకున్నది సాధించేందుకు ఎంతకైనా తెగిస్తారని, కాబట్టి ఎంజీ రోడ్డు లోని చారిత్రక గాంధీ విగ్రహ ప్రాంతంలో సీసీ కెమెరాలతో పాటు 24/7 నిఘా పెట్టాలని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి శనివారం మహంకాళి పోలీస్టేషన్ ఇన్స్పెక్టర్ కావేటి శ్రీనివాసరావు ను కలసి ఫిర్యాదుచేశారు. చారిత్రక గాంధీ పంచలోహ విగ్రహానికి ఏదేని నష్టం కలిగిస్తారన్న అనుమానం తమకుందని, వెంటనే సీసీ కెమెరాలతో పాటు నిఘా పెట్టాలని కోరారు, అవసరమైతే సీసీ కెమెరాల ఖర్చును భరించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్దమేనని మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

# చంద్రబాబువి దుర్మార్గమైన రాజకీయలు

### జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపాటు

**అమరావతి,మే28:** చంద్రబాబువి దుర్మార్గమైన రాజకీయలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. మంత్రి అంబటి



రాంబాబు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఓ విష సర్పం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే తప్ప మహానాడులో చేసిందేమీ లేన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చంద్రబాబు ఏమీ చేయలేదు. అది మహానాడు కాదు.. మోసపునాడు. వంద మహానాడులు చేసినా చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రాలేడన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా చంద్రబాబుకు నిద్రపట్టదు. చంద్రబాబు తప్పిదం వల్లే దయాఫ్రమ్ వాల్ కూలిపోయింది. కాఫర్ డ్యామ్ పూర్తికాకముందే దయా ఫ్రమ్ వాల్ నిర్మించారు. చంద్రబాబు చారిత్రాత్మక తప్పు చేయడం వల్లే ఇలా జరిగింది. మంత్రి ఇళ్లు దగ్గమైతే మహానాడులో ఖండించారా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వ్యతిరేకంగా మహానాడు జరుగుతోందని ఆరోపించారు. మామ ఎన్టీఆర్‌ను చంపి తద్దినం పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని మహానాడు చేస్తున్నాడు. చంద్రబాబు మాటలను ప్రజలు అసహ్యించు కుంటున్నారు. చంద్రబాబు ప్రజలు ఎప్పుడో మరిచిపోయారు. మహానాడులో చంద్రబాబు చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. మళ్లీ అధికారంలోకి వస్తానని చంద్రబాబు కలలు కంటున్నారు. చంద్రబాబు కంటే ఉన్మాది పాలన ఎవరిది అని ప్రశ్నించారు.

## సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం : సామాజిక న్యాయభేరీలో మంత్రుల వెల్లడి

**ఏలూరు,మే28:** సామాజిక న్యాయభేరి పేరుతో రాష్ట్ర మంత్రులు చేపట్టిన బస్సు యాత్ర మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీకి చెందిన 17 మంది మంత్రులు హాజరయ్యారు. పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో నేతలకు మంత్రులు నివాళులర్పించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని అన్నారు. 25 మంది ఉన్న కేబినెట్‌లో ఏకంగా 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు క్యాబినెట్ హోదా కల్పించిన ఏకైక సీఎం జగన్ మాత్రమే అని తెలిపారు. వెనుకబడ్డ కులాలకు వార్డు మెంబర్లుగా ఇవ్వడానికి ఆలోచించే ప్రతిపక్ష పార్టీలు క్విట్ జగన్మోహన్ రెడ్డి అనడం వారి మూర్ఖత్వానికి పరాకాష్ఠ అంటూ మంత్రులు విరుచుకుపడ్డారు. మంత్రుల సభకు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.



## పలు వార్డులలో నాలాలు పరిశీలించిన కమీషనర్

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** మున్సిపల్ కమిషనర్ వార్డు 12, 29 వార్డులు పర్యవేక్షించడం జరిగినది. వార్డులలో రాబోవు వర్షాకాలము దృష్ట్యా నాలాల శుభ్రతకు ప్రతిపాదనలు తయారు చేసి శుభ్రం చేయుటకు ఇంజినీర్లకు ఆదేశించారు. అలాగే మురికికాలువలను ప్రణాళిక ప్రకారము శుభ్రం చేయుటకు పారిశుధ్య సిబ్బందిని ఆదేశించినారు. అలాగే నూతన బస్ స్టాండ్ వద్ద జంక్షన్ డెవలప్మెంట్ పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయుటకు తెలిపినారు. వీరి వెంట కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్, నక్క జీవన్, ఎ.ఈ. శరణ్ తేజ, టి.పి.యస్. శ్యామ్ సుందర్ మరియు పారిశు ధ్య సిబ్బంది ఉన్నారు.

## నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ధర్మపురి మే 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి కామెంట్స్: ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం బాధ్యత



రాహిత్యంగా వ్యవహరిస్తోంది. బస్తాకు మూడు కిలోల చొప్పున తరుగు తీసిన 500 కోట్ల దోపిడీకి గురి అవుతున్నారు. 500 కోట్ల దోపిడీ గురి చేస్తుంటే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది. ఈ దోపిడీ లో ప్రభుత్వ నిర్లక్ష్యమా లేదా దోపిడీ లో భాగస్వామ్యం కావాలి. 500 కోట్ల దోపిడీ లో ఎవరు భాగస్వాములు. దీనికి మంత్రి కొప్పుల సమాధానం చెప్పాలి. ఈ దోపిడిని ఆధారాలతో రుజువు చేస్తా. ధర్మ కాంటా కు ట్రాక్ షీట్ కు మధ్య వ్యత్యాసం ఎందుకు. మిల్లర్లకు దోపిడి బాట అవకాశాన్ని కల్పిస్తుంది ప్రభుత్వమే. ఈ దీక్ష ప్రభుత్వానికి,స్థానిక మంత్రి కొప్పుల కు మెలుకొల్పు కావాలి. సీఎం కేసీఆర్ రైతులకు భరోసా కల్పించాల్సి%శీ%ది పోయి వరి వేస్తే ఉరి అనడం ఆశ్చర్యం కలిగించింది. ధర్మపురి రైతాంగా ప్రాంతం మొత్తం ధాన్యాన్ని సేకరించాల్సిన బాధ్యత మంత్రి కొప్పుల పై లేదా ఒక్క రోజన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడానికి తక్షణమే కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని శరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్. రైతుల సమస్యలు పరిష్కరించాలని ధర్మపురి తాసిల్దార్ కు వినతి. సోమవారం జగిత్యాల కు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వస్తున్నారు. ముందుగా ధాన్యం సేకరణ పట్ల రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు.

## కిశోర బాలికలు, మహిళలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**సైదాపూర్ మే 28 (ప్రజామంటలు):** అంతర్జాతీయ రుతుస్రావ (నెలసరి) దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు, కిషో ర బాలికలకు సానిటరీ ప్యాడ్స్ ను సర్పంచ్ కాయిత రాములు శనివారం పంపిణీ చేశారు. అంతర్జాతీయ రుతుస్రావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ కాయిత రాములు అధ్యక్షతన కిశోర బాలికలు, మహిళలచే గ్రామ సభ



నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... మహిళలు రుతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే వాడిన ప్యాడ్స్ ను చెత్తలో కలపకుండా ప్రత్యేకంగా పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. ఏఎన్ఎం ఇందిరా మాట్లాడుతూ.... కిశోర బాలికలు శారీరకంగా వస్తున్న మార్పులపై ఆందోళన చెందవద్దని వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రుతుస్రావ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడతారని అన్నారు. రుతుస్రావ సమయంలో ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు మాతంగి వెంకటయ్య, కొట్టే వెంకట్ రెడ్డి వివో ఏ శ్రీలత, ఆశ కార్యకర్త నిర్మల, మహిళలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ లైటింగ్ ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే

**మెట్ పల్లి మే 28 (ప్రజామంటలు):** కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు స్ట్రీట్ లైట్లు ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కోరుట్ల మెట్ పల్లి పురపాలక సంఘాలు నియోజకవర్గంలో రెండు ఉన్నందున రెండింటికి సమానంగా రూ. 50 లక్షల అత్యధిక నిధులు తేవడం జరిగిందని పట్టణాలు అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నానని మెట్ పల్లి పెద్ద చెరువు వద్ద నూతన నిర్మాణం జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులు త్వరగా పూర్తి అవుతుందని పనులు ఎప్పటికప్పుడు ఇంజినీర్లతో మాట్లాడుతున్నానని రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి చెందిన మున్సిపాలిటీలుగా కోరుట్ల మెట్ పల్లి తేవాలన్నది తన ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు, కమిషనర్ సల్వాది సమ్మయ్య కౌన్సిలర్ బంగాలి కాళ్ల కిషోర్, మొరపు గంగాధర్, అంగడి పురుషోత్తం లంక గంగాధర్, వనజా వుజగిరి లక్ష్మి, బుచ్చిరెడ్డి, కో ఆప్షన్ మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డి.ఈ. రాజు కుమార్, అరుణ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మహేష్ నాయకులు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# మహానాడులో మహిళలతో తిట్ల దండకాలా

## మండిపడ్డ మాజీమంత్రి పేర్నినాని

**విజయవాడ,మే28:** ప్రకాశం జిల్లాలో జరుగుతున్న టీడీపీ మహానాడుపై కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహానాడులో జరిగేవి చర్చలా?...క్యాబరేనా అని అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... మహానాడులో మహిళా నేతలతో జగన్ మోహన్ రెడ్డిని బూతులు తిట్టిస్తున్నారని మండిపడ్డారు. అసలు మహానాడు నిర్వహించే అధికారం చంద్రబాబు కుటుంబానికి లేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఫెయిల్ అయినందునే బస్సు యాత్ర చేస్తున్నామనడం కరెక్ట్ కాదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ఇప్పట్లో ఆగేది కాదని.. అది నిరంతర పక్రియ అని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టాలని పవన్ పార్టీ, చంద్రబాబు డిమాండ్ చేయలేదా అని ప్రశ్నించారు. వంగవీటీ మోహన రంగా పేరు పెట్టాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించిందని తెలిపారు. ఆయా అంశాలపై కూడా అవసరమైన సమయంలో నిర్ణయం తీసుకుంటారన్నారు. సీపీఎస్ ఉద్యోగులు ఇంటి ముందు పోస్టర్లు వేసుకోవడం సమంజసం కాదని... రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు వారికీ తెలుసని పేర్నినాని పేర్కొన్నారు.

# తెలుగుగడ్డపై జనించిన విశిష్ట వ్యక్తి ఎన్టీఆర్

## జనసేనాని పవన్ కళ్యాణ్ నివాళి

**అమరావతి,మే28:** తెలుగు గడ్డపై జన్మించిన విశిష్ట వ్యక్తులలో ఎన్టీఆర్ కూడా ఒకరు అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... సంప్రదాయ రాజకీయాలే ఆలంబనగా నడుస్తున్న రోజులలో ఒక రాజకీయ పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు భాగస్వామ్యం కల్పించి అభ్యుదయవాదిగా ఎన్టీఆర్ నిలిచారని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తి శత జయంతి  సందర్భంగా ఆయనకు పవన్ నమస్కారాలు తెలిపారు. తెలుగు భాషపై ఆయనకు ఉన్న మక్కువ, పట్టు నన్నెంతగానో ఆకట్టుకునేదని అన్నారు. తెలుగు భాష కీర్తి ప్రతిష్టలను ఆయన దేశం నలుదిశలా వ్యాపింప చేసిన తీరు అమోఘమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా భారతదేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేశారని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# మహానాడుపేరిట మాయనాడు

## మంత్రి ఆదిమూలపు సురేశ్ విమర్శలు

**విజయవాడ,మే28:** తెలుగుదేశం పార్టీ మహానాడు సదస్సు పెట్టి వైసీపీ పైన లేనిపోని ఆరోపణలు చేస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి సామాజిక న్యాయం పేరిట బస్సు యాత్ర చేపట్టామని వివరించారు. మహానాడు పేరిట మాయనాడు పెట్టి చంద్రబాబులేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. స్వతంత్ర భారతావనిలో ఎవరు ఇవ్వని విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వైసీపీ ప్రభుత్వం పదవులు ఇచ్చిందని తెలిపారు. సామాజిక న్యాయం అంటే స్థితిగతులు బాగుపడడమే అని చెప్పుకొచ్చారు. పార్టీ, ప్రాంతం, కులం చూడకుండా జగన్ అందరివాడుగా మారారన్నారు. మూడేళ్ల పాలన చూసిన తర్వాత ప్రజలంతా జగన్‌కు అండగా ఉండాలని తాము కోరుతున్నామని మంత్రి
ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# మంత్రుల రాక ఆలస్యంతో జనం ఇక్కట్లు

## ఎండలో నిలబడలేక పలువురు తిరుగు పయనం

**విజయవాడ,మే28:** గన్నవరంలో మంత్రుల రాక కోసం గంటల తరబడి జనాలు ఎదురు చూస్తున్నారు. బస్సుయాత్రలో మంత్రులు రానున్నారని జనాలను తరలించారు. దీంతో వారు మంత్రుల రాకకోసం పడిగాపులు పడ్డారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వెళ్లిపోకుండా స్టేజికి ఇరువైపులా ఇనుప స్టూళ్లు ఏర్పాటు చేశారు. బెజవాడ బెంజ్ సర్కిల్‌లోనూ దాదాపు ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. మంత్రుల రాక ఆలస్యం కావడంతో జనం ఇళ్లకు వెళ్లిపోయారు. తప్పనిసరి పరిస్థితుల్లో డ్వాక్రా బృందాలు మాత్రం మీటింగ్ జరిగేంత వరకూ వేచి ఉన్నాయి. మీటింగ్‌కు అటెండై తమ బృందాలతో ఫొటోలు దిగి పెట్టాలని అధికారుల ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంత్రులు రాక ముందు డ్వాక్రా మహిళలు ఫొటోలు దిగే పనిలో పడ్డారు. మంత్రుల బస్సు యాత్ర కోసం బందర్ రోడ్డులో ఆంక్షలు విధించారు. దీంతో బెజవాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన ఘనుడు బాబు

## మహానాడులో క్షమాపణలు వేడుకోవాలి

## చంద్రబాబును ఎన్టీఆరే శని అన్నాడన్న మంత్రి రోజా

**తిరుపతి,మే28:** ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు అని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ మరణానికి కారణమైన వాళ్లే.. ఇప్పుడు ఫొటోకి దండం పెడుతున్నారని, మహానాడులో అయినా ఎన్టీఆర్‌కు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని మంత్రి రోజా డిమాండ్ చేశారు. మహానాడులో సీఎం జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు చంద్రబాబు.




కానీ, సీఎం జగన్ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారు. మా ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలూ లబ్ది పొందుతున్నారు. 95 శాతం హామీలను సీఎం జగన్ అమలు చేశారని అన్నారు. అయితే మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తీసేసిన ఘనుడు చంద్రబాబు అని ఆమె ఎద్దేశా చేశారు. ఫ్యాన్ గాలి దెబ్బకు చంద్రబాబు, లోకేష్ పిచ్చెక్కి తిరుగుతున్నారని అన్నారు. మంచి చేశాం కాబట్టే.. ధైర్యంగా ప్రజల్లోకి వెళు తున్నాం అన్న మంత్రి రోజా.. అంబేద్కర్ పేరు పెట్టాలని టీడీపీ, జనసేన ఎందుకు డిమాండ్ చేశాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి పట్టిన శని చంద్రబాబు నాయుడే అని గతంలోనే ఎన్టీఆర్ చెప్పిన మాటలను ఏపీ మంత్రి ఆర్కే రోజా గుర్తుచేశారు. అంతకుముందు శనివారం ఉదయం నియోజకవర్గ నేతలతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రోజా మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి శని అని గతంలోనే స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. ఆయన ప్రాణాలు తీసి.. నేడు వారి ఫొటోకి దండలు, దండం పెడుతున్నాడు. ఎన్టీఆర్ పేరు ఓ జిల్లాకి పెడితే.. కనీసం బాబు కృతజ్ఞత కూడా ప్రదర్శించలేదన్నారు. మహానాడులో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా.. సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని మంత్రి రోజా మండిపడ్డారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. బాలకృష్ణ పరిస్థితి చూస్తుంటే బాధేస్తోం దన్నారు. నిమ్మకూరులో ఎన్టీఆర్‌ది పెద్ద విగ్రహం పెడతామంటున్నారని... బాలకృష్ణకు ఇన్నేళ్లు నిమ్మకూరు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. 2019 వరకు తమరే అధికారంలో ఉన్నారు కదా.. నిమ్మకూరును అభివృద్ధి చేయాలని అప్పుడు అనిపించలేదా? అని నిలదీశారు. ఎన్టీఆర్ కుటుంబాన్ని వాడుకుని చంద్రబాబు అధికారంలోకి వచ్చారని మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. ఇక మంత్రి విశ్వరూప్ ఇంటిపై జరిగిన దాడిని అమానుష చర్యగా అభివర్ణించిన ఆమె... అల్లర్లను అణచివేయడానికి పోలీసులు ఎంతో సమన్వయంగా వ్యవహరించారని మెచ్చుకున్నారు. అల్లర్లకు పాల్పడిన వాళ్లు ఎంతటి వాళ్లు అయినా వదిలేదేలే అని స్పష్టం చేశారు.

# పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి



**జనగామ మే 28 (ప్రజామంటలు):** పల్లె ప్రగతిని విజయవంతం చేయాలని, పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా మన రాష్ట్ర పల్లెలు బాగు పడుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందంజలో ఉందని అందుకు తగినట్టుగా ప్రగతి మరింత మెరుగు పెడుతూ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని, ఇందుకు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినయోగం చేసుకోవాలన్నారు. సీఎం కెసిఆర్ ఆదేశానుసారం పల్లె ప్రగతిని విజయవంతం చేసే బాధ్యతను ప్రజా ప్రతినిధులు, అధికారులు తీసుకోవాలన్నారు. వచ్చే నెల 3వ తేదీ నుండి చేపట్టనున్న 5వ విడత పల్లె ప్రగతి, నాలుగో విడత పట్టణ ప్రగతి సన్నాహక సమీక్ష సమావేశాన్ని మంత్రి జనగామ కలెక్టరేట్ లో శనివారం నిర్వహించారు. పల్లె ప్రగతి కార్యక్రమ నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, అధికారులుతో మంత్రి సమీక్షిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. తెలం గాణ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టడమే విజయానికి కారణంగా పేర్కొన్నారు. పల్లె ప్రగతిలో 20 పంచాయతీలు గుర్తింపు పొందగా అందులో 19 పంచాయతీలు జనగామ జిల్లాలో ఉండటం గర్వకారణంగా పేర్కొంటూ అందుకు కారకులైన ప్రతి ఒక్కరిని అభినంది ంచారు. ధాన్యం కొనుగోళ్లలో జిల్లా ముందుండటం గర్వకారణమన్నారు. తండాలు గూడెంలు ప్రగతి బాట పట్టాయి అంటే ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం అన్నారు. ఇదే తరహాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వినియోగంలోకి తెస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలన్నారు. అందుకు అవగాహన ఒక్కటే ప్రాధాన్యమని అధికారులు గ్రామస్థాయి సిబ్బందికి శిక్షణ ఇస్తూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిత్యం ఇంటింటికి చెత్త సేకరణ జరగాలని సేకరించిన చెత్త సెగ్రిగేషన్  అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు వర్మి కంపోస్టు చేపట్టి గ్రామ పంచాయతీకి ఆదాయం పెంచాలన్నారు. వైకుంఠ దామాల నిర్వహణ తప్పనిసరిగా జరగాలన్నారు. వైకుంఠధామం లలో పూల మొక్కలతో ఫెన్సింగ్ చేపట్టాలని నీటి సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని గుర్తించి అవార్డులకు ఎంపిక చేస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలో బోర్డులు ఏర్పాటు చేయాలని దళిత బంధు కల్యాణ లక్ష్మి తదితర అభివృద్ధి  పథకాల ను పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ పంచాయతీలు బోర్డులు ఏర్పాటు చేసి ప్రదర్శింప చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరిగిందని ఉపాధి హామీ నిధులు కూడా వారంలోగా విడుదల చేయడం జరుగుతుందన్నారు. పల్లె ప్రగతి లో ప్రభుత్వ భవనాలు శుభ్రపరిచేందుకు ఉపాధి హామీ పథకం కింద వాచర్ లను నియమించుకోవాలి అన్నారు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పంచాయతీ అధికారుల సమన్వయం పెంచుకోవాలన్నారు ప్రతి గ్రామపంచా యతీలో అనువుగా ఉన్న స్థలాలను క్రీడా స్థలాలుగా ఎంపిక చేయాలన్నారు జిల్లాలో ఇప్పటి వరకు 122 క్రీడా ప్రాంగణాలు గుర్తించడం జరిగిందని క్రీడా ప్రాంగణాలు ఎంత స్థలం ఉంటే అంత తీసుకో వాలని అధికారులకు సూచించారు క్రీడా ప్రాంగణాలలో దేవరుప్పుల మండలం 32 తో ముందంజలో ఉందన్నారు. క్రీడా ప్రాంగణాలకు మెటీరియల్ క్రింద 50 వేలు మంజూరు చేశామని, ప్రాంగణం పనులు చేపట్టేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులు సిటిజెన్స్ విద్యా కమిటీలు యువజన సంఘాలు మహిళా సంఘాలు తో సంప్రదిస్తూ అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. మొక్కలు నాటే పద్ధతిలో ఖర్చు తగ్గించుకునేందుకు మొక్కను సమావేశ మందిరం లోనికి తెప్పించి  ముళ్ళకంపతో సపోర్టు కర్రతో ఏవిధంగా రక్షణ కల్పించవచ్చు అన్నది ప్రయోగా త్మకంగా చేయించి చూపించారు. పట్టణ ప్రగతిలో రూ. 8 కోట్లు డ్రైనేజీలకు కేటాయించడం జరిగిందని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు తాటి కొండ రాజయ్య మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడక పోవటం ఉష్ణోగ్రత తీవ్రత కారణంగా పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమం కొంత ఆలస్యం అయింది అన్నారు పాడుపడ్డ బావులను పూడ్చి వేయించాలని బోర్లు కూడా తొలగింప చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ.... పల్లె ప్రగతి పట్టణ ప్రగతి గ్రామాల స్వరూపాన్ని మార్చి వేసిందని రిజర్వాయర్ల ద్వారా వేసవిలో త్రాగునీరు అందుబాటులో ఉండటం ప్రగతికి నిదర్శనమన్నారు గతంలో ఉన్న లోపాలను సవరించుకుంటూ మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. గ్రామ పరిధిలో ఉన్న హై స్కూల్స్ హాస్పిటల్స్ పరిశుభ్రంగా ఉంచాలని ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీలలో జవాబుదారీతనాన్ని పెంచుతామని పారదర్శకతను చేపడతామన్నారు ఉదయం ఆరు గంటలకే చెత్త సేకరణ ఇంటింటికీ జరిగేలా చర్యలు తీసుకుంటా మని తడి పొడి చెత్త ఇంటి వద్దనే జరగాలన్నారు గ్రామపంచాయతీ లోనూ పాఠశాలల్లోనూ రిజిస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ భవనాల్లో చేపట్టిన పరిశుభ్రతను రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు సువార్త రక్షణ స్వస్థత సభలకు హాజరైన ఎమ్మెల్యే డా. రాజయ్య

**చిల్పూర్ మే 28 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రభుత్వ పాఠశాల ప్రక్కన హెర్మోన్ గాస్పిల్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో మరియు హెర్మోన్ గాస్పిల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు, దైవజనురాలు ఎన్. లూథియా సమక్షంలో నిర్వహించిన క్రీస్తు సువార్త రక్షణ స్వస్థత సభలకు ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య ముఖ్య







అతిథిగా హాజరయ్యారు. క్రీస్తు సువార్త రక్షణ స్వస్థత సభలకు దైవజనురాలు ఎన్. లూథియా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అన్యుడిగా ఉన్న నన్ను దేవుడి ఏర్పాటులో భాగంగా పశువుల కాపరి నుండి ఒక పసిపిల్లల డాక్టర్ గా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి తొలి ఉపముఖ్యమంత్రి అయ్యాను అంటే అది దేవుని కృప అని తెలిపారు. దేవుడు ఒకర్ని ఎంచుకుని వారి చేత కార్యక్రమాలు నిర్వహిస్తాడని తెలిపారు. మనకు ఆపద వచ్చినప్పుడు ఎవరు ఉండకపోవచ్చు కానీ ప్రతి వాడికి దేవుడు అనే వాడు తప్పక ఉంటాడు. అందుకనే దిక్కు లేని వాడికి దేవుడే దిక్కు అని తెలిపారు. మన జీవితాలకు దేవుడే దిక్కు ఆ ఏసు ప్రభువే దిక్కు అని తెలిపారు. ఏసుప్రభువు నాలో ఉన్నాడు నాతో ఉన్నాడు – నీలో ఉన్నాడు నీతో ఉన్నాడు అని తెలిపారు. ఎడమ పక్క వెయ్యిమంది కుడి ప్రక్క పదివేల మందితో కూడిన ధైర్యం ఇచ్చే వాడు ఏసుప్రభు అని తెలిపారు. అంతా నమ్మకంతో విశ్వాసంతో దేవుని యందు జీవించాలని తెలిపారు. ఆరోగ్యవంతుడికి డాక్టర్ అవసరం లేదు కానీ మన లాంటి అన్యులకు దేవుడు అవసరం ఉంది. అందుకనే మనకోసం ఏసుప్రభువు పశువుల కొట్టంలో పుట్టాడని తెలిపారు. కారణం ఆయన బీదస్థులను ఎన్ను కోవడమే అని తెలిపాడు. ఎంత గొప్పదేవుడు అంటే లోక పాపముల కోసం సిలువ మీద మరణం పొంది రక్తం చిందించాడని తెలిపాడు. ఏసుప్రభువు నిజమైన దేవుడని నమ్మడం వల్లనే ఈ రోజు ప్రపంచంలో ఎక్కువమంది క్రైస్తవులే ఉన్నారని తెలిపారు. ఏసుప్రభువు రోగులను స్వస్థపరచడం, పక్షవాతం వచ్చిన వారిని నడిపించడం, చనిపోయిన వాళ్లను లేపడం వంటి అనేక అద్భుతాలు చేశాడు. అదేవిధంగా నీతి మార్గంలో నడవాలని చెప్పి శాంతి సందేశం వంటి బోధనలు చేయడం వలన ప్రజలు ఏసుప్రభు మార్గంలో నడవడం చూసిన రోమన్ చక్రవర్తులు, మత పెద్దలు ఓర్చుకోలేక యేసుక్రీస్తు పై ఆరోపణలు మోపి ఆయనను దూషించి సిలువపై మరణశిక్ష విధించారు. ఏసుప్రభుకు యూదుల రాజు అని పేరు. యూదుల రక్షణ కొరకు మనిషి అవతారమెత్తిన సంగతి మనందరికీ తెలుసు కానీ అంత్యదినాలలో ఏసుప్రభు ఎవరి కోసమైతే ఈ లోకానికి వచ్చాడో వారే ఏసుప్రభువును సిలువ వేయాలని చెప్పడం ద్రోహమైన చర్యగా అభివర్ణించారు. ఎవరైతే ఏసుప్రభు ప్రియ శిష్యులుగా ఉన్నారో వారు అందరు కూడా యేసు ప్రభువుకు దూరమైన పరిస్థితులను చూస్తామని తెలిపారు. ఏసుప్రభువు ఏ యూదుల పాపాల పరిహారం కోసమైతే వచ్చాడో ఆ యూదులే ఏసు ప్రభువును సిలువ వెయ్యాలి , సిలువ వెయ్యాలి అని అల్లర్లు చేస్తూ అక్కడ ఉన్న మత పెద్దలు అందరూ కూడా ఆయనను దోషిగా నిలబెట్టడం జరిగిందని తెలిపారు. అంటే ఏసుప్రభు ఎవరిని రక్షించాలని వస్తే వారే ఏసుప్రభును శిక్షించాలని చెప్పడం ఎంతటి నమ్మకద్రోహం అని తెలిపారు. అదేవిధంగా ప్రియ శిష్యులుగా ఉన్న వారే తప్పించుక తిరిగిన పరిస్థితి ఇవన్నీ లోకంలో ఇలాంటివి జరుగుతుంటాయి అంటే మనకు ఎవరైతే సహాయం చేస్తారో మనకి ఎవరైతే మేలు చేస్తారో వారి శ్రేయస్సు కోసం మనం తప్పక పని చేయాల్సిన అవసరం ఉందని సందేశం ఇచ్చారు.మేలు చేసిన వారికి కీడు చేయకూడదని సూచించారు.

సిలువ ఎవరికి వేస్తారు అంటే నరహంతకులకు , దేశద్రోహులకు వేసే అతి భయంకరమైన శిక్ష సిలువ వేయడం అని తెలిపారు.క్రీస్తు సిలువ పై చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ శాంతి–సమాధానం కలిగి, చేసిన మేలును మరువకుండా ఉండడం , మేలు చేసిన వారికి కీడు చెయ్యకుండా , ఇతరులకు సహాయపడటం, ఇతరులకు చెడు చేయకుండా ఉండడం , నమ్మక ద్రోహం చెయ్యకుండా, ఇతరుల శ్రేయస్సు కోరుకోవడం వంటి సందేశాత్మకమైన జీవితాన్ని గడపాలని సూచించారు. శ్రమ లేనివారు ఎక్కడ కూడా బాగుపడ్డ సందర్భాలు లేవు కావున ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక లక్ష్యం ఎంచుకుని ఆ లక్ష్య సాధన కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. అప్పుడే మనం అనుకున్న లక్ష్యం చేరుతామని తెలిపారు. ఇక్కడున్నవారు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధన కోసం అహర్నిశలు ఒక దీక్షతో కష్టపడ్డప్పుడు మాత్రమే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. వ్యక్తిగత జీవితాలు అయితే ఆ జీవితాలలో ఏ విధంగా మేలైన ఫలితాలు రావాలో అని ఆలోచించి అందుకు తగ్గట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. క్రైస్తవ సహోదరులందరూ కూడా దేవుడి యందు నమ్మకంతో, విశ్వాసంతో బైబిల్ అనుసారముగా జీవిస్తే అన్యులు సైతం ధన్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజ్, జాఫర్గాడ్ జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్, చిల్పూర్ మండల పార్టీ సమన్వయకర్త పోలేపల్లి రంజిత్ రెడ్డి , స్టేషన్ ఘనుపూర్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ మరియు మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, క్రైస్తవ దైవజనులు, క్రైస్తవ సహోదరులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అరాచకాలకు త్వరలోనే విముక్తి

## బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు : మహానాడులో చంద్రబాబు ఘాటు విమర్శలు

**ఒంగోలు,మే28:** ఏపీలో తప్పుడు రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఆమోదించరని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. జగన్ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. రెండోరోజు మహానాడులో మాట్లాడుతూ అధికారం కోసం ఎన్టీఆర్ రాజకీయంలోకి రాలేదని తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, పేద ప్రజల అండగా ఉండేందుకు వచ్చారనిఅన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం నేడు దేశానికే ఆహార భద్రత అయ్యిందని వెల్లడించారు. ఎన్టీఆర్ పరిపాలన దక్షుడు, సంస్కార వాది అని ప్రశంసించారు. సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. తెలుగు జాతి వెలుగు, పౌరుషం నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన యుగ పురుషడని అన్ని రంగాల్లో ఆయనకు ఆయనే సాటి అని ప్రశంసించారు. ఒంగోలు జిల్లా టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. టీడీపీ మహానాడుకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా ప్రజలు టీడీపీ వైపే ఉన్నారని తెలిపారు. మహానాడును చూసి జగన్‌తో సహ వైసీపీ నాయకులు గుండెలు పగిలేలా జనాలు తరలిరావాలని కోరారు. తప్పుడు రాజకీయాలను ప్రజలు ఆమోదించరని జగన్ తెలుసుకోవాలని సూచించారు. స్వర్గీయ ఎన్టీఆర్శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సీఎం జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్క చాన్స్ అని జనాన్ని నమ్మించిన జగన్ మోసపు రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఏపీలో మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మహిళ హక్కులు, రక్షణ కోసం పోరాడితే తనపై రాళ్ల దాడి చేశారని మండిపడ్డారు. అక్కచెల్లెళ్లకు అండగా పసుపు జెండా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. జగన్.. ఫ్లూట్ జింక ముందు



ఊదు.. మా ముందు కాదు. నాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదు. జగన్‌ను సీఎం సీటు నుంచి దించే వరకు పోరాడతానని స్పష్టం చేశారు. ప్రజలపై పన్నుల భారం మోపుతూ బాదేస్తున్నారన్నారని లోకేష్ మండిపడ్డారు.

**నాగార్జున మాటలు జాగ్రత్తగా మాట్లాడాలి: టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య హెచ్చరిక**

మంత్రి నాగార్జున ఉచ్చ నీచాలు తెలియకుండా మాట్లాడుతున్నారని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ట్విటర్ వేదికగా పేర్కొన్నారు. తమ నాయకుడు చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలుతున్నాడన్నారు. రాష్ట ప్రజలు సీఎం జగన్‌కు, వైసీపీకి త్వరలోనే స్వస్తి పలుకుతారన్నారు. మీ పార్టీ సామాజిక న్యాయం నేతి బీరకాయలో నెయ్యి లాంటిదని ఎద్దేవా చేశారు. అందుకు మీ బస్సు యాత్రకు వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. వైసీపీ నేతలు సభ్యత వీడి మాట్లాడవద్దని వర్ల రామయ్య హితవు పలికారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com